RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:128 SUNDAY ,OCTOBER 18,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :128 ఆదివారం, అక్టోబర్ 18, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

నాలుగు అస్త్రాలు.. బీఆర్ఎస్ కొత్త వ్యూహం..?

తాగునీరు, సాగునీరు, విద్యుత్, బొగ్గు చుట్టూ రాష్ట్ర రాజకీయాలు

ప్రజా సమస్యలే అస్త్రాలుగా గులాబీ పార్టీ అడుగులు..?



తెలంగాణ పత్రిక ప్రత్యేక రాజకీయ విశ్లేషణ :తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ప్రజల నిత్యజీవిత సమస్యలు, ప్రాథమిక అవసరాలు కీలక చర్చకు దారితీసే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తాగునీరు, సాగునీరు, విద్యుత్, బొగ్గు అనే ఈ నాలుగు ముఖ్యమైన అంశాలు రాష్ట్ర ప్రజల జీవనంతో, రైతుల భవిష్యత్తుతో మరియు పారిశ్రామిక రంగానికి వెన్నుముకగా నిలిచే సింగరేణి సంస్థతో ముడిపడి ఉన్నాయి. రాబోయే రోజుల్లో ఈ ప్రధాన అంశాలపైనే **మిగతా2లో**

తెలంగాణలో భానుడి భగభగలు..

శీతాకాలంలోనూ తగ్గని తీవ్రత..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో వేసవి కాలాన్ని తలపించేలా భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ పూర్తయిందని, రానున్న రెండు నెలల్లో ఎల్ నినో ప్రభావం మరింత తీవ్రం కానుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి శ్రీనివాసరావు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో గాలిలో ఉక్కపోత **మిగతా12లో**

సిద్దిపేట జిల్లాలోని ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా చేస్తాం



తెలంగాణ పత్రిక :

హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును, గ్లాస్ బ్రిడ్జిని, సమీపంలోని గుట్టను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎల్లమ్మ చెరువు వద్ద చేపట్టిన సుందరీకరణ పనులను, పండుగ ఏర్పాట్లను మంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సద్దుల బతుకమ్మ వేడుకల కోసం చెరువు వద్ద ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. – **మిగతా2లో**

కరెంట్, నీళ్లు పొదుపుగా వాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి



ఢిల్లీ నిరసనల వెనుక పెద్ద స్కెచ్



ఢిల్లీ ఓటర్ల జాబితా నిరసనలపై బీజేపీ ఎంపీ కొండా సంచలన వ్యాఖ్యలు

భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ఎన్‌క్లేవ్‌ల సమస్యతో వివాదాన్ని ముడిపెట్టిన వైనం

ప్రధాని మోదీకి వ్యతిరేకంగా 'రెజీమ్ ఛేంజ్' కుట్ర జరుగుతోందని ఆరోపణ

తెలంగాణ పత్రిక :ఢిల్లీలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల వెనుక భారీ కుట్ర దాగి ఉందని తెలంగాణ బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.

12

నీళ్ల విషయంలో తెలంగాణకు రేవంత్‌రెడ్డి ద్రోహం..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి:తెలంగాణ ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా చేసేందుకు కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆక్షేపించారు. నీళ్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ సీఎంగా ఉన్నంత కాలం ఏపీ పాలకులు ఏమీ మాట్లాడలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకే వారు కొత్త ప్రతిపాదనలు తెచ్చారన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రేవంత్ సర్కారుపై పలు విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి నీటిని విడిచిపెడితే, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు ఒడిసిపట్టారని హరీశ్?రావు అన్నారు.అత్యంత ముఖ్యమైన నీళ్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని **మిగతా11లో**

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం పై ఉక్కుపాదం



తెలంగాణ పత్రిక: మాదకద్రవ్యాల నిరోధానికి ఎన్నో చర్యలు తీసుకున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. మాదకద్రవ్యాల పై ఉక్కుపాదం మోపుతున్నామని పేర్కొన్నారు. 2029 డిసెంబర్ 31వ తేదీలోగా డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసు కుందని వెల్లడించారు. – **మిగతా2లో**

హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు

-అక్టోబర్ 13న 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు -దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు -షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి -కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ

2

నిరసన యాత్రకు ముందు దీప్కేను అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు

--బెయిల్ ఇచ్చిన మందిర్ మార్గ్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు -రూ. 50,000 వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశం

కరెంట్, నీళ్లు పొదుపుగా వాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు. గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

సిద్దిపేట జిల్లాలోని ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా చేస్తాం

హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును, గ్లాస్ బ్రిడ్జిని, సమీపంలోని గుట్టను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎల్లమ్మ చెరువు వద్ద చేపట్టిన సుందరీకరణ పనులను, పండుగ ఏర్పాట్లను మంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సద్దుల బతుకమ్మ వేడుకల కోసం చెరువు వద్ద ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని.. పట్టణానికి కబడ్డీ అకాడమీతో పాటు స్విమ్మింగ్ పూల్ కూడా మంజూరైనట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక అభివృద్ధి ద్వారా ప్రాంతానికి మరింత గుర్తింపు తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే, 2007లో శంకుస్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులు, సుప్రీంకోర్టు కేసు సమస్యలు తొలగిపోయాయని, ప్రస్తుతం కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ జరుగుతోందని వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని.. సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుత పంట కాలంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు మాత్రమే కాకుండా.. అవసరాన్ని బట్టి రాత్రి వేళల్లో కూడా విద్యుత్ సరఫరా అందించేలా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ముఖ్యమంత్రి సూచించిన విధంగా ప్రజలందరూ విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని పిలుపునిచ్చారు. రాబోయే పంట సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని.. వరి పంటకే పరిమితం కాకుండా నీటి వనరులకు అనుగుణంగా ఇతర పంటలను కూడా సాగు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అర్హులైన పేదలకు ఇళ్లను అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో సాగునీరు, విద్యుత్, పర్యాటకం, గృహ నిర్మాణం వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం పై ఉక్కుపాదం

అందుకోసం ఎన్నో కార్యక్రమాలు, వ్యూహాలను మనం చూడబోతున్నామని తెలిపారు. డ్రగ్స్ హానికరమని.. ఇవి దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు డీజీపీ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ ఏక్తా దివస్-2026 సందర్భంగా శనివారం ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో జాతీయ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణలో మాదకద్రవ్యాల నిర్మూలన, డ్రగ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ సీవీ ఆనంద్ హాజరై, ప్రసంగించారు. ఆరు రోజుల క్రితం వివిధ రాష్ట్రాల్లో ఈ ర్యాలీ ప్రారంభమైందని వెల్లడించారు. ఈ ర్యాలీలో ఐదు రాష్ట్రాల వారు పాల్గొన్నారని అన్నారు.

నషా ముక్త్ భారత్ థీమ్ పేరుతో ఏక్తా దివస్ ర్యాలీ..

ఐదు రోజుల తర్వాత ఈ ర్యాలీ నేడు హైదరాబాద్ చేరుకుందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణ నుంచి ఏడుగురు మోటార్ సైకిల్ ర్యాలీలో జాయిన్ అవుతారని చెప్పారు. అక్టోబర్ 30వ తేదీన ఈ ర్యాలీ గుజరాత్ రాష్ట్రం కెవాడియా చేరుకుంటుందని తెలిపారు. ఆరోజు కెవాడియాలో జరిగే సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జన్మదిన వేడుకల్లో పాల్గొంటారని అన్నారు. భారతదేశంలో ఎన్నో సంస్కృతి సంప్రదాయాలు ఉన్నాయని తెలిపారు. మనం అందరం భారతీయులమని చాటి చెప్పేందుకే ఈ ఏక్తా దివస్ ర్యాలీ నిర్వహిస్తున్నామని వివరించారు. నషా ముక్త్ భారత్ థీమ్ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

డ్రగ్స్ దుష్ప్రభావాల పై ఈగల్ ఫోర్స్ ప్రత్యేక దృష్టి..

కాగా, రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా నిర్వహించనున్న జాతీయ మోటార్‌సైకిల్ ర్యాలీని డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించడంపై ఈగల్ ఫోర్స్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారంలో భాగంగా ఆయా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గచ్చిబౌలిలో యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం చేపట్టారు. మెహదీపట్నం మీదుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఈ ర్యాలీ చేరుకోనుంది. అలాగే, సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీలో యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించనున్నారు. పటాన్‌చెరు మీదుగా ఐఐటీ కందికి మోటార్‌సైకిల్ ర్యాలీ చేరుకోనుంది. అక్కడి నుంచి కర్ణాటకలోని జహీరాబాద్ ఉమ్దాబాద్ వైపు ర్యాలీ కొనసాగనుంది. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈగల్ ఫోర్స్ ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడంపై దృష్టిసారించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సమాజమంతా ఏకం కావాలని ఈగల్ ఫోర్స్ అధికారులు సందేశమిచ్చారు. జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యత, మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటమనే అంశాలతో ఈగల్ ఫోర్స్ అధికారులు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నారు.

నిరసన యాత్రకు ముందు దీప్కేను అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు న్యూఢిల్లీలోని మందిర్ మార్గ్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు శనివారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 50,000 వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించిన న్యాయస్థానం, ఆయన విడుదలకు మార్గం సుగమం చేసింది. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 126, 170 ప్రకారం, ఏడాది పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదన్న షరతుకు ఆయన కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో సీజేపీ తలపెట్టిన 'లెట్రో దో తిరంగా' నిరసన యాత్రకు ముందు, శుక్రవారం ఢిల్లీ పోలీసులు ఆయనను ముందుజాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకున్నారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 126, 170 కింద ఆయన పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నిరసన యాత్రకు ముందు సుమారు 20 మందికి పైగా పోలీసులు దీప్కే నివాసానికి వెళ్లి ఆయనకు రెండు నోటీసులు అందజేశారు. కన్నాట్ ప్లేస్ పరిసరాల్లో ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం వల్ల తొక్కిసలాట జరిగే అవకాశం ఉందని, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడే ప్రమాదం ఉన్నందున అక్కడ నిరసనలు చేపట్టరాదని ఒక నోటీసులో పేర్కొన్నారు. గతంలో సమర్పించిన బాండ్ షరతులను ఉల్లంఘిస్తున్నారని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జారీ చేసిన రెండో నోటీసులో పోలీసులు హెచ్చరించారు. అక్టోబర్ 10న కూడా దీప్కే, ఆయన సహచరులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు ముందుజాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. ఏడాది పాటు శాంతియుతంగా ఉంటామని హామీ ఇస్తూ, ఒక్కొక్కరు రూ. 50,000 పూచీకత్తు సమర్పించి వారు విడుదలయ్యారు. సీజేపీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌లో 'లెట్రో దో తిరంగా' యాత్రను నిర్వహించాలని నిర్ణయించింది. అయితే, బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నందున, ఢిల్లీ పోలీసులు ఈ యాత్రకు అనుమతి నిరాకరించారు.

గురువు కోమటిరెడ్డి కోసం తలైనా ఇస్తా.. కానీ నీళ్ల కోసం యుద్ధమే

జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ గురువైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోసం తన తలనైనా నరుక్కుంటానని... కానీ పాలమూరు ప్రాంత నీటి హక్కుల విషయంలో మాత్రం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీళ్ల కోసం అవసరమైతే గురువుతోనైనా యుద్ధం చేస్తానని, తన ప్రాంత ప్రయోజనాలే తనకు ముఖ్యమని తేల్చిచెప్పారు. జడ్చర్లలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల మధ్య నీటి కేటాయిం పుల వివాదంపై ఆయన తన వైఖరిని స్పష్టం చేశారు. ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే ప్రతిపాదనను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. ముందుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా పాలమూరుకు నీరందించాకే, డిండికి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు కేవలం 60 శాతమే పూర్తయ్యా యని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కోసం జేఏసీ తలపెట్టిన జలదీక్షకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ప్రాజెక్టు సాధన కోసం పాలమూరు ఎమ్మెల్యేలంతా ఐక్యంగా పోరాడతామని చెప్పారు. అదే సమయంలో, ప్రతి అంశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనవసరంగా లక్ష్యంగా చేసుకోవద్దని ఆయన హితవు పలికారు.

దళితులు, గరిజనులు, మైనార్టీలే 'సర్' అసలైన లక్ష్యం

ఏఐసీసీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను అక్రమంగా తొలగించారని ఆయన ఆరోపించారు.హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన. తొలగించిన ఓట్లలో ఎక్కువ శాతం దళితులు, ఆదివాసీలు, మైనారిటీ వర్గాలకు చెందినవే ఉన్నాయని అన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, దాని పరిరక్షణ కోసమే 2017లో రాహుల్ గాంధీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ పోరాటం కాంగ్రెస్ భవిష్యత్తు కోసం కాదని, దేశ ప్రజల భవిష్యత్తు కోసమని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న ఈ ఆరోపణలను భారత ఎన్నికల సంఘం గతంలోనే ఖండించింది. 13 కోట్ల ఓట్లను తొలగించారనడం అవాస్తవమని, ముసాయిదా జాబితాల రూపకల్పన సమయంలో 'నివాసం లేనివారు, చిరునామా మారినవారు, మరణించినవారు, డూప్లికేట్' కేటగిరీ కింద గుర్తించిన వారి సంఖ్య మాత్రమే అదని ఈసీ అక్టోబర్ 2న ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ ఫెలోషిప్ ద్వారా మొదటి బ్యాచ్‌లో 50 మందికి, రెండో బ్యాచ్‌లో 100 మంది నిపుణులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.

హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్, సైబర్ ఫ్రాడ్ సిండికేట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్, ముంబై, పుణే, మెహసానా, సూరత్ నగరాల్లోని 20 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో మనీలాండరింగ్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని గుర్తించినట్లు ఈడీ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 13న నిర్వహించిన ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర సాక్ష్యాధారాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద, ఈ కేసుతో సంబంధం ఉన్న పలు సంస్థలు, వ్యక్తుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు పేర్కొంది. "ఆల్ ప్యానెల్ ఎక్స్ఛేంజ్", "MGM91" అనే ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రజల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకుని మోసం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో భాగంగా గతంలో పుణె, ముంబై, బెంగళూరు నగరాల్లో సోదాలు జరిపిన అధికారులు, ఎడ్జమ్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రామ్ యూ రాంధానిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. బాధితుల నుంచి సేకరించిన నిధులను రాంధానికి చెందిన పుణె సంస్థ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించినట్లు దర్యాప్తులో తేలింది.

నాలుగు అస్త్రాలు.. బీఆర్ఎస్ కొత్త వ్యూహం..?

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ప్రజల నిత్యజీవిత సమస్యలు, ప్రాథమిక అవసరాలు కీలక చర్చకు దారితీసే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తాగునీరు, సాగునీరు, విద్యుత్, బొగ్గు అనే ఈ నాలుగు ముఖ్యమైన అంశాలు రాష్ట్ర ప్రజల జీవనంతో, రైతుల భవిష్యత్తుతో మరియు పారిశ్రామిక రంగానికి వెన్నుముకగా నిలిచే సింగరేణి సంస్థతో ముడిపడి ఉన్నాయి. రాబోయే రోజుల్లో ఈ ప్రధాన అంశాలపైనే సమగ్ర కార్యాచరణతో ప్రజల్లోకి వెళ్లాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. ప్రతిపక్షంగా ప్రజల క్షేత్రస్థాయి సమస్యలను ప్రధానంగా ఎత్తిచూపుతూ, తమ గత పాలనను ప్రస్తుత పరిస్థితులతో పోల్చి చూపడమే ఈ వ్యూహం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తోంది. అయితే ఈ నాలుగు అంశాలపై పార్టీ ఎలాంటి సమగ్ర కార్యాచరణను అధికారికంగా ప్రకటించబోతోందనే విషయాన్ని రాబోయే రోజుల్లో స్పష్టంగా గమనించాల్సి ఉంది.

తాగునీరు.. ప్రతి ఇంటి ప్రాథమిక అవసరం

తాగునీరు అనేది కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదు. అది ప్రజల ప్రాథమిక అవసరం మరియు ప్రాథమిక హక్కు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు వేసవి కాలంలో నీటి సరఫరా, పైపులైన్ల నిర్వహణ, భూగర్భ జలమట్టాల తగ్గుదల, నీటి వనరుల పరిరక్షణ వంటివి అత్యంత కీలకంగా మారుతున్నాయి. ప్రజలకు క్రమం తప్పకుండా సురక్షితమైన తాగునీరు అందుతోందా లేదా, సరఫరాలో అంతరాయాలు ఎక్కడ ఎదురవుతున్నాయి, నీటి కొరత ఉన్న ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం ఏమిటి అనే అంశాలపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను సేకరించే అవకాశం ఉంది. గతంలో తాగునీటి వ్యవస్థ కోసం చేపట్టిన కార్యక్రమాలను, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులతో పోల్చి మాట్లాడటం ద్వారా ప్రజా చర్చను బలంగా లేవనెత్తవచ్చని ప్రతిపక్షం యోచిస్తోంది.

సాగునీరు.. రైతు భవిష్యత్తుకు జీవనాడి

తెలంగాణ రాజకీయాల్లో సాగునీటి రంగానికి ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. వ్యవసాయం రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాల జీవనాధారం. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువలు, చెరువులు మరియు భూగర్భ జలాలు ఇవన్నీ నేరుగా వ్యవసాయ ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతాయి. రైతులకు సాగునీరు సమయానికి అందుతోందా, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఎలా ఉన్నాయి, చివరి ఆయకట్టు వరకు నీరు చేరుతోందా, వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉన్నాయా అనే ప్రశ్నలపై స్పష్టమైన అవగాహన అవసరం. బీఆర్ఎస్ తన పాలనా కాలంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు, వాటి ద్వారా లబ్ధి పొందిన ఆయకట్టు వివరాలను వివరిస్తూనే, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి ఇబ్బందులపై వాస్తవ గణాంకాలతో ప్రజల్లోకి వెళ్లడమే ప్రధాన అస్త్రంగా మారే అవకాశం ఉంది.

విద్యుత్.. రైతు నుండి పరిశ్రమల వరకు కీలకం

విద్యుత్ సరఫరా అనేది వ్యవసాయం, గృహ అవసరాలు, చిన్న తరహా వ్యాపారాలు మరియు భారీ పరిశ్రమలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా వ్యవసాయ మోటార్లకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడం, లో-వోల్టేజ్ సమస్యలు నివారించడం, సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడటం రైతులకు అత్యంత కీలకమైన విషయాలు. రైతులకు ప్రకటించిన విద్యుత్ సదుపాయాలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయి, గృహ వినియోగదారులపై విద్యుత్ బిల్లుల భారం ఎలా ఉంది, పరిశ్రమలకు క్రమం తప్పకుండా విద్యుత్ అందుతోందా అనే అంశాలపై చర్చకు బీఆర్ఎస్ ప్రాధాన్యం ఇస్తే, అధికార పక్షం కూడా తన పనితీరును గణాంకాలతో వివరించాల్సి ఉంటుంది. గత పాలనలో విద్యుత్ రంగంలో సాధించిన విజయాలను, ప్రస్తుత సరఫరా పరిస్థితులను పోల్చి పరిశీలించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకోనుంది.



బొగ్గు.. సింగరేణి కార్మికుల భవిష్యత్తు

తెలంగాణలో బొగ్గు అంటే కేవలం ఖనిజ సంపద మాత్రమే కాదు. అది వేలాది సింగరేణి కార్మికుల జీవనోపాధి, వారి కుటుంబాల భవిష్యత్తు, పారిశ్రామికాభివృద్ధి మరియు విద్యుత్ ఉత్పత్తితో ముడిపడిన సున్నితమైన అంశం. సింగరేణి సంస్థ భవిష్యత్తు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, కొత్త గనుల అభివృద్ధి, ప్రైవేటీకరణ ముప్పు నివారణ, కార్మికుల భద్రత, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు మరియు సంస్థ ఆర్థిక స్థితిగతులు రాజకీయ చర్చలో కీలకంగా మారనున్నాయి. బొగ్గు గనుల కేటాయింపులు, ప్రైవేటు సంస్థల పాత్ర, కార్మికుల సంక్షేమంపై ఏ పార్టీ ఎలాంటి విధానం అనుసరిస్తుందనేది ప్రజలు తీవ్రంగా గమనిస్తున్నారు. సింగరేణి విషయంలో భావోద్వేగ నినాదాల కంటే కార్మికుల సమస్యలకు పరిష్కారాలు, సంస్థకు దీర్ఘకాలిక ప్రణాళికలు చూపడంపైనే పార్టీల విశ్వసనీయత ఆధారపడి ఉంటుంది.

నాలుగు అంశాలు.. ఒకే ప్రజా అజెండా

తాగునీరు ప్రజల దాహాన్ని తీర్చే ప్రాథమిక అంశం. సాగునీరు రైతు పంటను కాపాడి భరోసా ఇచ్చే అంశం. విద్యుత్ ప్రజల జీవనానికి, వ్యవసాయానికి మరియు పారిశ్రామిక ప్రగతికి అవసరమైన ప్రధాన వనరు. బొగ్గు తెలంగాణ పారిశ్రామిక వేగానికి, సింగరేణి కార్మికుల ఉపాధికి సంబంధించిన కీలకమైన అంశం. ఈ నాలుగింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి ప్రజల సమస్యల ఆధారంగా స్పష్టమైన రాజకీయ కార్యాచరణ రూపొందిస్తే బీఆర్ఎస్‌కు ప్రజల్లో తన వాదనను బలంగా వినిపించే అవకాశం దక్కుతుంది. అయితే ఆ వ్యూహం ఎంతవరకు ఫలిస్తుందనేది పార్టీ నాయకత్వం అనుసరించే విధానం, క్షేత్రస్థాయిలో ప్రజల నుండి వచ్చే స్పందన మరియు ప్రతిపక్షం చూపే ప్రత్యామ్నాయ పరిష్కారాలపై ఆధారపడి ఉంటుంది.

ముగింపు: తీర్పు చెప్పాల్సింది ప్రజలే

తెలంగాణ రాజకీయాల్లో నినాదాల కంటే క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందుతున్న ఫలితాలే ప్రధాన పాత్ర పోషిస్తాయి. బీఆర్ఎస్ తన గత పాలనా విజయాలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేస్తుండగా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగుతోంది. రెండు పక్షాల వాదనలను ప్రజలు గమనిస్తున్నప్పటికీ, చివరకు వారికి కావాల్సింది రాజకీయ విమర్శలు కాదు. పంపులో సురక్షితమైన తాగునీరు, పొలానికి సమయానికి సాగునీరు, నిరంతర నాణ్యమైన విద్యుత్, సింగరేణి కార్మికులకు భద్రమైన భవిష్యత్తు మాత్రమే ప్రజలు కోరుకుంటున్నారు. ఈ నాలుగు ప్రాథమిక అంశాలపై ఏ పార్టీ ప్రజలకు నిజమైన భరోసా ఇస్తుందో వారి అనుభవాల ఆధారంగానే రాబోయే రోజుల్లో స్పష్టమైన నిర్ణయానికి వస్తారు...

యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండండి!

-ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత.. తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలి

-రైతులకు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి హరిచందన సూచన

సూర్యాపేట ।। అక్టోబర్ 17 ।। తెలంగాణ పత్రిక ।। జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ ।।

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నందున యాసంగి సీజన్‌లో వరి సాగుకు దూరంగా ఉండాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధికారి, రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖల కార్యదర్శి దాసరి హరిచందన రైతులకు సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఆమె స్పష్టం చేశారు.

పంటలు ఎండిపోవడంతో రైతులకు నష్టాలు

శుక్రవారం నల్లగొండ జిల్లా కనగల్ మండలం శేరిలింగోటం గ్రామంలో నీటి కొరతతో ఎండిపోతున్న వరి, పత్తి పంటలను దాసరి హరిచందన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి పంటల పరిస్థితి, నీటి లభ్యత, సాగు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం ముందుగానే



హెచ్చరించినప్పటికీ పలు ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేపట్టారని ఆమె పేర్కొన్నారు. పంట చేతికొచ్చే సమయంలో భూగర్భ జలాలు అడుగంటడంతో వరితోపాటు పత్తి పంటలు కూడా ఎండిపోతున్నాయని, దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వరి సాగుతో నీరు, విద్యుత్ వినియోగం అధికం

అధిక నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయడం వల్ల భూగర్భ జలాల వినియోగం పెరగడంతోపాటు విద్యుత్ వినియోగం కూడా అధికమవుతుందని హరిచందన వివరించారు. తీరా పంట చేతికి రాకపోతే రైతులు పెట్టుబడులు కోల్పోయి తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నీటి లభ్యతను అంచనా వేసిన తర్వాతే పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

నీటి కొరత ఎదురయ్యే పరిస్థితుల్లో బోర్లు, బావుల కింద వరి సాగు చేయకుండా తక్కువ నీటితో పండే స్వల్పకాలిక పంటలను ఎంచుకోవాలని ప్రత్యేక అధికారి సూచించారు. ప్రస్తుతం పంటలు ఎండిపోవడం వల్ల నష్టపోతున్న రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకోవాలని కోరారు. తద్వారా ఇతర రైతులు ముందస్తుగా అప్రమత్తమై పంట నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఇతర సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆమె వెల్లడించారు. రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికలో మార్పులు చేసుకుని నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.

అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

ఈ పర్యటనలో నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్, జిల్లా వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి శేఖర్, ఏవో బి. అమరేందర్ గౌడ్, శేరిలింగోటం సర్పంచ్ పోషమల్ల సురేష్, ఏఈవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మోతె శోభన్ రెడ్డి గారిని కలిసిన మేడ్చల్ ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ నాయకులు



మేడ్చల్:తెలంగాణపత్రిక17

తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డి గారిని మేడ్చల్ ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ నాయకులు టీజీసీఎంఎఫ్‌సీ మేడ్చల్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఆరె పవన్ కళ్యాణ్ గారి వెంట కలిసి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరె మధుకర్ (మాజీ కో-ఆప్షన్ సభ్యుడు), పంజగరి ఆంజనేయులు (మాజీ టౌన్ ప్రెసిడెంట్), ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎర్ర విజయ్ రావు, ఉపాధ్యక్షుడు ఓంరాజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు తమ సమస్యలను మోతె శోభన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు. ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇవ్వడంతో ఆటో యూనియన్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

8వ ప్రపంచ తెలుగు సాహితీ మహోత్సవాలకు...

-కవి మాన్యపు భుజేందర్ కు ఆహ్వానం

పాలకుర్తి అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక):

తెలుగు భాష, సాహిత్యం సంస్కృతి పరిరక్షణకు కృషి చేస్తూ ముందుకు సాగుతున్న అంతర్జాతీయ సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎనిమిదవ ప్రపంచ తెలుగు సాహితీ మహోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన కవి,కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ కు సాదర ఆహ్వానం అందింది. నవంబర్ 1వ తేదీ 20 26 ఆదివారం రోజున రాజమహేంద్రవరం రూరల్ ధవలేశ్వరం



గౌతమి సదన్ ఆడిటోరియంలో జరగనున్న సాహితీ మహోత్సవంలో ప్రపంచ కవి సమ్మేళనం, సాహిత్య సదస్సులు, పుస్తకావిష్కరణలు, కూచిపూడి భరతనాట్యం, జానపద కళారూపాలు నిర్వహించనున్నారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తి



మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, ప్రణాళిక అధికార ప్రతినిధి టీ పార్థసారథి మొదలగు నిర్వాహకులు భుజేందర్ కు ఆహ్వానం పంపించారు. ఈ సాహితీ మహోత్సవాలకు దేశ విదేశాలకు చెందిన ప్రముఖ కవులు, సాహితీవేత్తలు హాజరుకానున్నారు. జనగామ జిల్లా నుండి మాన్యపు భుజేందర్ కు ఆహ్వానం అందడం పట్ల జిల్లా సాహితీ మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

త్రాగునీటి సమస్య తలెత్తకుండా బోర్లు వేయిస్తున్న సర్పంచ్ అనిత నర్సింగ్ యాదవ్



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం । అక్టోబర్ 17

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామంలో త్రాగునీటి కొరత తలెత్తకుండా గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్ ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా గ్రామంలో బోర్లు వేయిస్తున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు, కమిటీ సభ్యుల సహకారంతో సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపడుతున్న సర్పంచ్‌ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి

-లింగరావుపల్లిలో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ

కల్వకుర్తి అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు.... ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించడం, వ్యవసాయ రంగానికి అవసరమైన నీటిని పొదుపుగా వినియోగించు



కోవడం, రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. అలాగే వ్యవసాయానికి, తాగునీటి సరఫరాకు అవసరమైన విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు, నీటి సంరక్షణకు ఉపయోగపడే పనులను గుర్తించి చేపట్టాలని సమావేశంలో చర్చించారు. భవిష్యత్తులో వర్షాభావ పరిస్థితులు ఎదురైనా గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ, గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గ్రామస్థాయిలో సమష్టి కృషి అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు..... గ్రామ ప్రజలు, రైతులు నీటి పొదుపు చర్యలను పాటిస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి గారు ఉప సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి గారు వీఆర్ లక్పతి నాయక్ గారు పంచాయతీ కార్యదర్శి మహేష్ వార్డు మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతి నిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు....

అమెరికాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-ముఖ్య అతిథిగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి



పాలకుర్తి అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక):

అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం ఫ్రెస్నోలో ఉన్న శ్రీకృష్ణ బృందావన మందిరం (హిందూ టెంపుల్ ఆఫ్ ఫ్రెస్నో) ఆధ్వర్యంలో అక్టోబర్ 16న బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, వీటా ఫౌండర్ అండ్ చైర్మన్ హన్మాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజించారు. విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, భావితరాలకు వాటి గొప్పతనాన్ని పరిచయం చేసేలా ఇలాంటి వేడుకలను నిర్వహించడం విశేషం. ఈ వేడుకలు తెలుగు ప్రజల మధ్య ఐక్యతను, సాంస్కృతిక అనుబంధాన్ని చాటిచెప్పాయి.

నేరాల నియంత్రణకే నిఘా నేత్రాలు సీసీ కెమెరాలను ప్రారంభించిన

-మల్యాల సీఐ రాజకుమార్

మల్యాల, అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని పలు గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణ కోసమే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని మల్యాల సీఐ రాజకుమార్ తెలిపారు. శనివారం మండలంలోని గుడిపేట గ్రామంలో సర్పంచ్ శ్వేత ఆధ్వర్యంలో నూతనంగా అమర్చిన నిఘా నేత్రాలను (సీసీ కెమెరాలు) ఎస్సై సందీప్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల నిఘా ద్వారా నేరాల నియంత్రణ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంతో పాటు దొంగతనాల నివారణకు ఇవి ఎంతగానో దోహదపడతా



యని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామంలో శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగిలి హనుమంతు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క అనిల్ సీనియర్ నాయకులు మ్యాక లక్ష్మణ్ అంజిరెడ్డి బండి రవి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కౌన్సిలర్ పాపి శెట్టి రామన్న దంపతులు


-బి ఆర్ ఎస్ పార్టీ తరపున ప్రముఖ నటి మధుప్రియ

కల్వకుర్తి అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

కడ్తాల్ మండలంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఉత్సాహబారితంగా జరిగాయి ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ తరపున ప్రముఖ నటి మధుప్రియ విచ్చేసి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు ఈ వేడుకలలో ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ పాపి శెట్టి రామన్న సతీమణి శ్వేత రామన్న తో కలిసి బతుకమ్మ పండుగ వేడుకలో పాల్గొన్నారు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్ర తి కంగా



నిలుస్తుందని మహిళలు సంప్రదాయ బంధంగా నిర్వహించే వేడుకలు మన సంస్కృతిని భవితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పలువురు పేర్కొన్నారు తెలంగాణ ఆడపడుచులు ఆటపాటలు పూల బతుకమ్మలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది ఈ కార్యక్రమంలో నాయకులు మహిళలు స్థానిక ప్రజలు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

కరీంనగర్ జిల్లా అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కరీంనగర్ లోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం రాత్రి ఉద్యోగులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా జిల్లా అధికారినిలతో మరియు ఉద్యోగినిలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు తెలంగాణ జానపద గీతాలు, సన్నాయి, డోలు వాయిద్యాల, నడుమ నూతన కలెక్టర్ కాంప్లెక్స్ ప్రాంగణం పండగ శోభను సంతరించుకుంది

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఘనంగా కుంకుమార్చన

పాలకుర్తి అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక):



10వ వార్షికోత్సవం సందర్భంగా పోతన ఉత్సవ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు 7వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన కుంకుమార్చన కార్యక్రమంలో భాగంగా ఆడపడుచులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో తరించి తీర్థప్రసాదాలు స్వీకరించి నారు .

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించిన కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న

కల్వకుర్తి అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక



ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన కొత్ర ఆనంద్ కు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ పాపి శెట్టి రామన్న ఆర్థిక సహాయం అందజేశారు ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ఆర్థిక ఇబ్బందులలో ఉన్న నీరు పేద కుటుంబాలకు తన వంతు సాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు సామాజిక సేవ కార్యక్రమాలలో భాగంగా బాధిత కుటుంబానికి సాయం అందించిన పాపిశెట్టి రామన్న కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు శీను నాయక్ వడ్డే మోని శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆర్థిక సాయం

జగిత్యాల, అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పర్రావుపేట గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కిషన్‌రావుపేట గ్రామానికి చెందిన శాతరాజుల కొమురయ్య ముల్కల్ల శ్రీనివాస్ మృతి చెందారు. ఈ ఘటనపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు తన సిబ్బంది ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున మొత్తం రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన మంత్రికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

దమ్మపేట ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో బతుకమ్మ సంబరాలు

-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ



తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 17

దమ్మపేట ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కోర్టు సిబ్బంది, మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి భవాని, న్యాయవాదులు సంధ్యారాణి, అరుణ, సునీత, మురళి, బాలరాజు, శ్రీను, ఉదయ్, సతీష్, భవాని, ఏపీపీ శ్రీధర్, కోర్టు సిబ్బంది రాంబాబు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

చారిత్రాత్మక బురుజుకు పునరుజ్జీవం!

-పంచాయతీ పాలకవర్గం, యువత సమష్టి కృషి..
-పూర్వవైభవం దిశగా అడుగులు
-బురుజుపై పిచ్చిమొక్కల తొలగింపు

నంగునూరు, అక్టోబరు 17(తెలంగాణ పత్రిక):





గ్రామ చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన చారిత్రాత్మక కట్టడానికి మళ్లీ కొత్త కళ వచ్చింది. కాలక్రమంలో చెట్లు, పొదలు, పిచ్చి మొక్కలతో నిండిపోయిన సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ లోని బురుజుకు గ్రామ పాలకవర్గం, యువత, గ్రామ పెద్దలు కలిసి పునరుజ్జీవం పోశారు. గ్రామానికి తలమానికంగా నిలిచిన ఈ చారిత్రక నిర్మాణాన్ని శనివారం శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దారు. బురుజుపై భారీ విద్యుత్ దీపాన్ని ఏర్పాటు చేశారు. దీంతో బురుజు మరోసారి గ్రామస్తుల దృష్టిని ఆకర్షిస్తోంది.

చారిత్రక గుర్తింపునకు కొత్త కళ

మగ్దుంపూర్ గ్రామానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్న బురుజు స్థానికంగా ప్రాధాన్యం కలిగిన నిర్మాణం. కాలక్రమంలో బురుజుపై చెట్లు, పొదలు, గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగాయి. దీంతో కట్టడం అందవిహీనంగా మారింది. చారిత్రక ప్రాధాన్యం కలిగిన నిర్మాణాన్ని సంరక్షించాలనే ఆలోచనతో గ్రామ పాలకవర్గం, యువత, గ్రామ పెద్దలు ముందుకొచ్చారు. బురుజుపై పేరుకు పోయిన పిచ్చిమొక్కలను తొలగించారు. పరిసరాలను శుభ్రం చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. గ్రామ వారసత్వాన్ని కాపాడుకోవడంలో భాగంగా చేపట్టిన ఈ చర్య స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది.

రాత్రి వేళల్లోనూ ప్రత్యేక ఆకర్షణ

బురుజుపై భారీ విద్యుత్ దీపాన్ని ఏర్పాటు చేయడంతో రాత్రివేళల్లోనూ ఈ నిర్మాణం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గ్రామానికి వచ్చే వారికి బురుజు కనిపించేలా దీపం ఏర్పాటు చేయడం ద్వారా పరిసరాలకు కొత్త శోభ చేకూరింది. గ్రామ చారిత్రక గుర్తింపును మరింత అందంగా నిలబెట్టేందుకు ఈ చర్య దోహదపడనుంది.

పండుగలకు వేదిక బురుజు

మగ్దుంపూర్ లో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను బురుజు వద్ద ఘనంగా నిర్వహిస్తారు. ఈ వేడుకలతో బురుజుకు గ్రామ ప్రజలతో ప్రత్యేక అనుబంధం ఏర్పడింది. పండుగల సమయంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి సంబరాలు చేసుకుంటారు. అలాంటి ప్రత్యేకత కలిగిన ప్రదేశాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడం పండుగల శోభను మరింత పెంచనుంది.

సమష్టి కృషితో వారసత్వ పరిరక్షణ

గ్రామంలోని చారిత్రక కట్టడాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రభుత్వ యంత్రాంగం, గ్రామ పంచాయతీ పాలక వర్గంతోపాటు యువత, గ్రామపెద్దలు ముందుకొస్తే వారసత్వ సంపదను పరిరక్షించడం సాధ్యమవుతుందని మగ్దుంపూర్‌లో చేపట్టిన కార్యక్రమం చాటి చెబుతోంది. ఇలాంటి ప్రయత్నాలు గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతోపాటు భావితరాలకు స్థానిక చరిత్రపై అవగాహన కల్పిస్తాయి. బురుజు పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచడం, నిర్మాణం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవడం, అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టడం కూడా ముఖ్యమే. గ్రామ చారిత్రక సంపదను కాపాడేందుకు ప్రజల భాగస్వామ్యం కొనసాగాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్, వాసర యాదమల్లు, వాసరి శ్యామ్, జాప హరికృష్ణ, స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

-ఫైళ్లు, రికార్డుల క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి
-ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 17 అక్టోబర్





జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్‌ను శుభ్రం చేయడంతో పాటు, పోలీస్ స్టేషన్ల ఆవరణల్లో చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్లలోని ఫైళ్లు, రికార్డులను క్రమపద్ధతిలో అమర్చుతూ 5ఎస్ విధానాన్ని అమలు చేశారు. అవసరమైన రికార్డులను వర్గీకరించడం, ఫైళ్లను సులభంగా గుర్తించేలా క్రమబద్ధీకరించడం, కార్యాలయ గదులు, ఫర్నిచర్, ఫైళ్ల అల్మారాలను పరిశుభ్రంగా ఉంచడం, రికార్డుల నిర్వహణకు నిర్దిష్ట ప్రమాణాలను పాటించడం, ఈ విధానాలను నిరంతరం కొనసాగించడం వంటి అంశాలపై దృష్టి సారించారు. పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు, రికార్డుల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కార్యాలయాలను క్రమబద్ధంగా నిర్వహించాలని, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు.

జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా కొలుగూరి దామోదర్ రావు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం







జగిత్యాల అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా కొలుగూరి దామోదర్ రావు వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి జగిత్యాల పట్టణంలోని ఎల్.ఎల్ గార్డెన్ లో రైతు సేవా సంకల్ప సభ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుమాల రాజ్ కుమార్ కో-ఆప్షన్ సభ్యుడు గట్టు సతీష్ పాక్స్ డైరెక్టర్లు అదరవేని రాజయ్య, మంచాల మల్లేశం, నట్టి వెంకటేశం, బల్లని సారయ్య, రేగుంట దుబ్బవ్వ, పునుగోటి పురుషోత్తం రావు, నీరటి గంగారెడ్డి, జుంబర్తి శంకర్, బొల్లె గంగయ్య, కేతి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నాగిరెడ్డి గంగారెడ్డి, చమిల్ల మంజుల, కౌన్సిలర్లు సర్పంచులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫామ్ పాండ్స్ నిర్మాణంతో రైతులకు ప్రయోజనం

-ఎల్ నీ నో ప్రభావంతో ఏర్పడే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత
-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 17





ఎల్ నీ నో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి వంటి పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించేందుకు నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎంపీడీవో లు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల తో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..వీబీజీ రామ్ జీ ఉపాధి హామీ పథకం కింద నిబంధనలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు ఉపయోగపడే నీటి గుంతలు, ఫామ్ పాండ్స్, వర్షపు నీటి నిల్వ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు వంటి పనులను చేపట్టడం ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు సహజ వనరుల సంరక్షణకు తోడ్పడలన్నారు. ఎల్ నీ నో ప్రభావం వల్ల తలెత్తే వాతావరణ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నీ నో ను ఎదుర్కోవాలంటే భూగర్భ జలాల పరిరక్షించాలి

-ఫామ్ పాండ్లతో బహుళ ప్రయోజనాలు
-నిబంధనల ప్రకారం ఫామ్ పాండ్ల కమ్యూనిటీ సోక్ పిట్స్, నిర్మాణాలు చేపట్టాలి
-వీబీ--జీ రామ్ జీ పథకం కింద పనులు వేగవంతం చేయాలి
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 17 అక్టోబర్





శనివారం పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో వి బి జి రామ్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. లఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..పంటల సాగుకు నీటి కొరత లేకుండా, వర్షపు నీటిని ఒడిసిపట్టి అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకునేందుకు చేపడుతున్న ఫామ్ పాండ్ల నిర్మాణశీ,సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం , జలసిరి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫామ్ పాండ్ల నిర్మాణ పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత లోతు, ఎత్తు, పొడవులతో ఫామ్ పాండ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. ప్రతి మండలంలో,ప్రతీ గ్రామ పంచాయతీ లో ఐదు ఫామ్ పాండ్ల చొప్పున ఎంపిక చేసి, వాటి నిర్మాణ పనులను క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. నిర్మాణ పనులకు ప్రతిరోజూ ఎంత మంది కూలీలు హాజరవుతున్నారు, వారికి ఎంత మేర కూలి చెల్లిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూలీల హాజరును తప్పనిసరిగా నమోదు చేయడంతో పాటు, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో భూగర్భ జల మట్టాల పెంపు, నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వీబీ--జీ రామ్ జీ పథకం కింద అవసరమైన పనులను గుర్తించి, చేపట్టాలని సూచించారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, మరమ్మతులు, ఇతర నీటి సంరక్షణ పనులకు సంబంధించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,ఎంపీడీవో విష్ణువర్ధన్ , తాహసిల్దార్ సతీష్ గ్రామ మాజీ సర్పంచ్ జగన్ పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో ఆధునిక పోకడలు



-సంప్రదాయానికి కొత్త సవాళ్లు!
-డీజే హోరులో జానపద గేయాలకు ప్రాధాన్యం తగ్గుతోందా?
-ప్రకృతి, సంస్కృతి, ఆధునికత మధ్య సమతుల్యతే కీలకం

సంగుమూరు, అక్టోబరు 17(తెలంగాణ పత్రిక):





తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ కాలానుగుణంగా కొత్త రూపాలను సంతరించుకుంటోంది. ఆధునిక హంగులు, డీజేలు, సామాజిక మాధ్యమాల సందడి వేడుకలకు ఆకర్షణను పెంచుతున్నప్పటికీ, కొన్ని చోట్ల సంప్రదాయ బతుకమ్మ పాటలు, జానపద కళలు, ప్రకృతితో ముడిపడిన ఆచారాలకు ప్రాధాన్యం తగ్గుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా వేడుకలు నిర్వహిస్తూనే, బతుకమ్మ అసలు స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రకృతితో పెనవేసుకున్న పూల పండుగ

బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదు.. ప్రకృతితో తెలంగాణ ప్రజలకు ఉన్న అనుబంధానికి ప్రతీక. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి స్థానిక పూలతో బతుకమ్మలను పేర్చడం, మహిళలు సమూహాలుగా చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటలాడటం ఈ పండుగ ప్రత్యేకత. కుటుంబ సభ్యులు, ఆడపడుచులు కలిసి వేడుకల్లో పాల్గొనడం ద్వారా సామాజిక బంధాలు బలపడతాయి. తరతరాలుగా మౌఖికంగా అందుతున్న బతుకమ్మ పాటల్లో తెలంగాణ యాస, పల్లె జీవనం, మహిళల అనుభవాలు, సామాజిక సంబంధాలు ప్రతిబింబిస్తాయి. అందుకే బతుకమ్మను ఒక పండుగగానే కాకుండా తెలంగాణ జానపద, సాంస్కృతిక వారసత్వంగా భావించాలి. నేటి బతుకమ్మ వేడుకల్లో డీజేలు, సినిమా పాటలు, భారీ సౌండ్ సిస్టమ్‌లు కొన్ని ప్రాంతాల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. యువత ఉత్సాహంగా పాల్గొనడం, కొత్త తరాలు పండుగకు చేరువ కావడం సానుకూల పరిణామాలే. అయితే ఆధునిక సంగీతానికే అధిక ప్రాధాన్యం లభించి, సంప్రదాయ గేయాలు వెనుకబడితే సాంస్కృతిక వారసత్వం క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. డీజేల వినియోగంలో సమతుల్యత పాటించడం అవసరం. వేడుకల్లో సంప్రదాయ బతుకమ్మ పాటలకు ప్రత్యేక సమయం కేటాయించాలి. స్థానిక జానపద కళాకారులను ప్రోత్సహించాలి. శబ్ద కాలుష్యం వల్ల ప్రజలకు, వృద్ధులకు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆధునికత పండుగకు ఆకర్షణను జోడించాలి తప్ప, దాని మూలాలను మరుగునపరచకూడదు.

ఆర్భాటం కంటే ఆత్మీయతే ముఖ్యం

సామాజిక మాధ్యమాల ప్రభావంతో బతుకమ్మ వేడుకల్లో ఫొటోలు, వీడియోలు, ప్రత్యేక అలంకరణలు, పోటీ ప్రదర్శనలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందంగా బతుకమ్మలను అలంకరించడం, సామూహిక వేడుకలు నిర్వహించడం పండుగకు ప్రచారం కల్పిస్తున్నాయి. అయితే ప్రదర్శన, పోటీ, ఆర్భాటాలే ప్రధానమైతే పండుగ వెనుక ఉన్న సామాజిక సందేశం మరుగునపడే అవకాశం ఉంది. ఎవరి బతుకమ్మ పెద్దది, ఎవరి అలంకరణ ఆకర్షణీయమైనది అనే పోటీ కంటే మహిళల ఐక్యత, ప్రకృతి పట్ల కృతజ్ఞత, పరస్పర ఆత్మీయతకు ప్రాధాన్యం ఇవ్వాలి. పండుగ గొప్పతనం ఖర్చులోనో, హంగుల్లోనో కాకుండా అందరినీ కలిపే సామూహిక స్ఫూర్తిలో ఉందని గుర్తించాలి.

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం

ప్రకృతితో ముడిపడిన బతుకమ్మ పండుగ పర్యావరణ పరిరక్షణకు కూడా సందేశాన్నివ్వాలి. స్థానిక పూలను వినియోగించడం, అవసరానికి మించి పూల సేకరణను నివారించడం, ప్లాస్టిక్ అలంకరణలను తగ్గించడం వంటి చర్యలు చేపట్టాలి. బతుకమ్మ నిమజ్జనం అనంతరం చెరువులు, కుంటల్లో ప్లాస్టిక్, థర్మాకోల్, ఇతర వ్యర్థాలు పేరుకుపోకుండా చూడాలి. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయడం, వ్యర్థాలను సేకరించి సక్రమంగా తొలగించడం స్థానిక సంస్థలతో పాటు ప్రజల బాధ్యత కూడా. పర్యావరణ హితమైన వేడుకల ద్వారా బతుకమ్మ పండుగలోని ప్రకృతి ప్రేమను ఆచరణలో చూపించవచ్చు.

సంప్రదాయ పరిరక్షణలో యువత భాగస్వామ్యం

బతుకమ్మ సంస్కృతిని భావితరాలకు అందించడంలో యువత కీలక పాత్ర పోషించాలి. పాఠశాలలు, కళాశాలల్లో సంప్రదాయ పాటల పోటీలు, జానపద కళా ప్రదర్శనలు నిర్వహించాలి. పెద్దల నుంచి పాత బతుకమ్మ పాటలను సేకరించి డిజిటల్ రూపంలో భద్రపరచాలి. వాటి అర్థాలను కొత్త తరాలకు వివరించాలి. గ్రామాలు, పట్టణాల్లో నిర్వహించే ఉత్సవాల్లో స్థానిక కళాకారులకు అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వం, సాంస్కృతిక సంస్థలు, యువజన సంఘాలు సమన్వయంతో పనిచేస్తే సంప్రదాయాలకు మరింత ప్రాచుర్యం లభిస్తుంది. సామాజిక మాధ్యమాలను కూడా జానపద గేయాల ప్రచారానికి, తెలంగాణ సంస్కృతి విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగించుకోవచ్చు.

మార్పును ఆహ్వానిద్దాం.. మూలాలను కాపాడుకుందాం!

కాలంతో పాటు పండుగల నిర్వహణలో మార్పులు రావడం సహజం. బతుకమ్మ వేడుకల్లోనూ ఆధునికతకు చోటుండాలి. అయితే ఆ మార్పుల మధ్య ప్రకృతి పట్ల ప్రేమ, జానపద గేయాల మాధుర్యం, మహిళల ఐక్యత, తెలంగాణ సంస్కృతి ప్రత్యేకత నిలిచివుండాలి. తంగేడు పూల పరిమళం, బతుకమ్మ పాటల మాధుర్యం, మహిళల సామూహిక ఉత్సాహం కలిసినప్పుడే ఈ పండుగ అసలైన వైభవం ప్రతిబింబిస్తుంది. ఆధునికతను ఆహ్వానిస్తూనే సంప్రదాయాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత.

గోకారంలో భూ రీ-సర్వేపై గ్రామ సభ.. రైతులకు అధికారుల అవగాహన

తెలంగాణ పత్రిక చారకొండ, అక్టోబర్ 17:



నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని గోకారం గ్రామంలో భూ రీ-సర్వే--2026 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు శనివారం గ్రామ పంచాయతీ పరిధిలో అవగాహన గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు పాల్గొని భూ రీ-సర్వే విధానం, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూ రికార్డుల సవరణకు సంబంధించిన అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమానికి చారకొండ తహసీల్దార్ ఉమ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ), డీఐ, మండల సర్వేయర్, గిర్దావర్, గ్రామ పాలన అధికారి (జీపీఓ), లైసెన్స్‌డ్ సర్వేయర్లు హాజరయ్యారు. గోకారం, చంద్రాయణపల్లి గ్రామాలకు చెందిన రైతులతో పాటు గోకారం శివారులో భూములు కలిగిన ఎర్రవల్లి గ్రామ రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. భూ రీ-సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, భూ రికార్డుల్లో ఉన్న తప్పులు, వ్యత్యాసాలను గుర్తించి నిబంధనల ప్రకారం సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏయే సర్వే నంబర్లలో ఏ తేదీన సర్వే నిర్వహించనున్నారో ముందుగానే సంబంధిత రైతులకు సమాచారం అందిస్తామని పేర్కొన్నారు. రైతులు తప్పనిసరిగా సహకరించాలి, తమ భూములకు సర్వే నిర్వహించే సమయంలో రైతులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, భూమి హద్దులను సర్వే బృందానికి ప్రత్యక్షంగా చూపించా లని అధికారులు సూచించారు. అలాగే పట్టాదారు పాస్‌బుక్‌లు, భూమికి సంబంధించిన ఇతర ఆధార పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. భూ రీ-సర్వే ద్వారా భూములకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడంతో పాటు, పారదర్శకమైన మరియు పక్కా భూ రికార్డుల రూపకల్పనకు అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. ఈ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు రైతులు, ప్రజాప్రతినిధులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ గ్రామ సభలో వివిధ గ్రామాల రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టాక్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ పద్మావతి సాయికిరణ్....



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 17.

పోతంగల్ మండలంలోని టాక్లి గ్రామంలో శనివారం అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులు మగాడి మగారే పద్మావతి సాయికిరణ్ చేతుల మీదుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు,నాయకులు కలసి గ్రామ లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను అందజేశారు.ఈ రేషన్ కార్డులు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చందర్ నాయక్,ఉప సర్పంచ్ కాంబ్లే సురేఖ జ్యోతిపాల్, జిపి కార్యదర్శి రాము,గ్రామ పెద్దలు సంజయ్, శివాజీ,శ్రీనివాస్,రాజేశ్వర్ గ్రామ పాలన అధికారులు జె.శ్రీకాంత్,కే.శ్రీకాంత్, వార్డ్ సభ్యులు చిక్లే దేవీదాస్,గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కందికట్కూర్ లో మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

ఇల్లంతకుంట అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది.ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వాహకులు రూ. 1,00,001 ధనరాశితో విశేష అలంకరణ చేశారు. ధనానికి, ఐశ్వర్యానికి ప్రతీక అయిన మహాలక్ష్మి రూపంలో అమ్మవారి చుట్టూ కరెన్సీ నోట్లతో అలంకరణ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అమ్మవారి వెనుక బంగారు వర్ణ సూర్యప్రభ, ఇరువైపులా సింహ ప్రతిమలు, పూలమాలలతో మండపం కనువిందుగా ముస్తాబైంది.మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారి దర్శనానికి గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

శ్రీ సార్వజనిక్ దేవీ నవరాత్రి ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ శతచండి యాగం.

-పాల్గొన్న మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ దంపతులు.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 17.



కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ సార్వజనిక్ దేవి నవరాత్రి ఆధ్వర్యంలో 25వ. రజతోత్సవ వేడుకల్లో భాగంగా వినలేశ్వర్ మందిరం వద్ద శ్రీ శత చండీయాగంలో మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ దంపతులతో పాటు వివిధ జంటలు శ్రీ శత చండీయాగంలో మహా లక్ష్మి దేవి రూపంలో పూజలను అందుకోవడం జరిగింది. ఈ చండీయాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా శ్రీసార్వజనిక్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ... నేటికీ రెండవ రోజు చండీయాగం పూర్తి కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సార్వజనిక్ దేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రేగడి మైలారంలో ఘనంగా దుర్గామాత నవరాత్రి వేడుకలు

బొంరాస్‌పేట్ (అక్టోబర్ 17) తెలంగాణ పత్రిక ప్రతినిధి:




దుర్గామాత నవరాత్రుల సందర్భంగా బొంరాస్‌పేట్ మండలంలోని రేగడి మైలారం గ్రామంలో శనివారం భక్తిశ్రద్ధలతో నవరాత్రి వేడుకలు కొనసాగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ దుర్గామాత మండపా లను గ్రామస్థులతో కలిసి బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి జగదీశ్వర్, సాగర్ తదితరులు దర్శించుకున్నారు. మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవా రిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భవాని మాలధారులు, భక్తులు, గ్రామస్థులు, చిన్నారులు, మహిళలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి మండపాల వద్ద భక్తి వాతావరణం నెలకొంది. నవరాత్రి ఉత్సవాలు గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య కొనసాగుతున్నా యని నిర్వాహకులు తెలిపారు.

నాగార్జునసాగర్ ఎడమ కాలువలో బాలిక మృతదేహం లభ్యం

-10--15 ఏళ్ల వయసున్న బాలికగా అనుమానం.. ఎరుపు రంగు దుస్తులు ధరించి ఉన్న మృతదేహం

బాలిక ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి

సూర్యాపేట । అక్టోబర్ 17 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం ఆచార్యులగూడెం సమీపంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువలో బాలిక మృతదేహం కొట్టుకుపోతుండటాన్ని గుర్తించారు. సుమారు 10 నుంచి 15 సంవత్సరాల మధ్య వయసున్న బాలికగా అనుమానిస్తున్నారు. బాలిక ఎరుపు రంగు దుస్తులు ధరించి ఉన్నట్లు సమాచారం. బాలిక మృతదేహాన్ని గుర్తించిన నేపథ్యంలో, ఇటీవల ఎవరైనా బాలిక కనిపించకుండా పోయి ఉంటే వారి కుటుంబ సభ్యులు ఈ సమాచారాన్ని గమనించాలని కోరుతున్నారు. బాలికకు సంబంధించిన వివరాలు తెలిసినవారు లేదా తమ కుటుంబంలో ఎవరైనా బాలిక కనిపించకుండా పోయినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చారకొండలో భక్తిశ్రద్ధలతో దుర్గామాత పూజలు



తెలంగాణ పత్రిక చారకొండ అక్టోబర్ 17 :

చారకొండ మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిస్తూ భక్తులను ఆకట్టుకుంటున్నారు.ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మండపం వద్ద మహిళలు నిర్వహించిన కోలాటాలు, బతుకమ్మ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అమ్మవారి మాలధారణ చేసిన భక్తులు తొమ్మిది రోజులపాటు నియమ నిష్ఠలతో దీక్షలు చేపట్టి భక్తితో పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి మాలధారణ భక్తులు, స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

నకిరేకల్ టోల్ ప్లాజా వద్ద భారీ ట్రాఫిక్ జామ్!

-దసరా ప్రయాణాలతో వాహనాల బారులు.. ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లింపు

-ఫాస్టాగ్ సమస్యలు, సాంకేతిక లోపాలతో వాహనదారుల ఇబ్బందులు



నకిరేకల్ / అక్టోబర్ 17 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్

దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీతో జాతీయ రహదారి 65పై పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పండుగ సెలవుల నేపథ్యంలో పెద్ద సంఖ్యలో వాహనాలు రహదారిపైకి రావడంతో టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు, పలువురు వాహనదారుల వద్ద ఫాస్టాగ్ బ్యాలెన్స్ లేకపోవడం, టోల్ వసూలు ప్రక్రియలో తలెత్తిన సాంకేతిక సమస్యలు కూడా రద్దీకి కారణమయ్యాయి. వాహనాలు నెమ్మదిగా కదలడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ ప్రభావం కనిపించింది. పండుగ నేపథ్యంలో వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించాలని, ప్రయాణానికి ముందే ఫాస్టాగ్ బ్యాలెన్స్ తనిఖీ చేసుకోవాలని సూచిస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.


ఉత్తర్వులు వచ్చాయి.. రిజిస్ట్రేషన్లు ఎప్పుడవుతాయి?

-22-ఏ బాధితులకు ఊరట ఎప్పటికి?

-అర్హత ఉన్నా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందేనా?

-ప్రత్యేక కథనం -- 2

తెలంగాణ పత్రిక ప్రతినిధి, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17:



22-ఏ నిషేధిత భూముల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు ప్రకటించింది. అర్హమైన ఇళ్లు, ప్లాట్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు మార్గం కల్పించే విధానాన్ని తీసుకొచ్చింది. అయితే ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడటం ఒక ఎత్తయితే, క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందడం మరో ఎత్తు.

ఎవరికి లభించనుంది ఊరట?

సంబంధిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చెల్లుబాటు అయ్యే లేఅవుట్, భవన నిర్మాణ అనుమతులు, లింక్ డాక్యుమెంట్లు వంటి ఆధారాలున్న ఆస్తులను పరిశీలించే అవకాశం ఉంది. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీల ద్వారా అర్హతను నిర్ధారించే ప్రక్రియ కీలకంగా మారనుంది. అయితే నిషేధిత జాబితాలో ఉన్న ప్రతి ఆస్తికీ రిజిస్ట్రేషన్ అనుమతి లభిస్తుందని భావించరాదు. ప్రభుత్వ భూములు, చట్టపరమైన పరిమితులున్న భూములు, కోర్టు వివాదాల్లో ఉన్న ఆస్తులకు సంబంధించి ప్రత్యేక నిబంధనలు వర్తించవచ్చు.

బాధితులకు ఎదురవుతున్న ప్రశ్నలు

ఒకే ఆస్తికి రెవెన్యూ రికార్డుల్లో ఒక వివరమూ, రిజిస్ట్రేషన్ శాఖలో మరో వివరమూ ఉంటే ఏ శాఖను సంప్రదించాలి? దరఖాస్తు ఎక్కడ చేయాలి? ఎన్ని రోజుల్లో పరిష్కారం లభిస్తుంది? తిరస్కరణకు గురైతే తదుపరి చర్య ఏమిటి?

ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు, పారదర్శకమైన విధానం లేకపోతే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రయోజనం ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది. అందుకే దరఖాస్తుల స్వీకరణ నుంచి తుది నిర్ణయం వరకు ప్రతి దశను బాధితులకు తెలియజేయడం అవసరం. ప్రజలకు కావాల్సింది హామీలు మాత్రమే కాదు.. తమ ఆస్తికి సంబంధించిన సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుందో తెలిపే స్పష్టమైన గడువు.

చివరి కథనంలో..

22-ఏ జాబితాలో తప్పులు ఎలా గుర్తించాలి? బాధితులు ఏ పత్రాలతో అధికారులను సంప్రదించాలి? రికార్డుల్లో తప్పులకు బాధ్యత ఎవరిది? ప్రభుత్వానికి ముందున్న కీలక సవాళ్లేమిటి?

రైతులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

-- ఎండిపోతున్న పంటలను కాపాడాలి

జగిత్యాల, అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక):



మెట్‌పల్లి, కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకుల పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాగు నీరు విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలంటే రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగం సింగరేణి సంస్థకు సంబంధించి సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ సంక్షోభంలోకి వెళ్తోందని నాయకులు విమర్శించారు. సింగరేణి నుంచి బొగ్గు సరఫరా సక్రమంగా జరిగితే విద్యుత్ ఉత్పత్తికి మద్దతు లభిస్తుందని ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ జరిగితే తెలంగాణ రైతాంగానికి మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే??? ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు పంట నష్టం జరగకుండ వెంటనే విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు తిరుపతిరెడ్డి ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్ సుధాకర్ గౌడ్ విష్ణు జావిద్ భీమనాతి సత్యనారాయణ ఆకుల ప్రవీణ్ మొరపు తేజ సుద్దాల రాజేశ్వర్ గౌడ్ మహేందర్ చిరంజీవి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఖో ఖో లో కాంస్య పథకం

-రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల్లో కరీంనగర్ జిల్లా బాలురకు కాంస్య పతక

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 17



లీగ్ దశలో ఐదు జిల్లాలపై విజయం -- క్రీడాకారులను అభినందించిన జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రతినిధులు కరీంనగర్, 45వ రాష్ట్రస్థాయి జూనియర్ ఖో ఖో ఛాంపియన్‌షిప్ పోటీల్లో కరీంనగర్ జిల్లా బాలుర జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించింది. అక్టోబర్ 15 నుంచి 17వ తేదీ వరకు జరిగిన ఈ పోటీల్లో కరీంనగర్ జట్టు సత్తా చాటింది. పోటీల్లో భాగంగా లీగ్ దశలో నిజామాబాద్, పెద్దపల్లి, నాగర్ కర్నూల్, హైదరాబాద్ జిల్లాల జట్లపై కరీంనగర్ బాలురు విజయం సాధించి మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కరీంనగర్ జిల్లా జట్టుకు కోచ్‌గా డప్పు రమేష్ వ్యవహరించారు. పోటీలకు ముందు పది రోజుల పాటు ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని నిర్వహించి క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని పోటీలకు సన్నద్ధం చేశారు. శిక్షణ ఫలితంగా క్రీడాకారులు రాష్ట్రస్థాయి వేదికపై మంచి ప్రతిభ కనబరిచి పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. మహేందర్ రావు క్రీడాకారులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాలుర జట్టును తెలంగాణ రిఫరీల బోర్డు కన్వీనర్ వంగపల్లి సూర్య ప్రకాష్, జిల్లా సంఘ ఉపాధ్యక్షులు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, డాక్టర్ రవీందర్, కట్ట సంతోష్, బావురపు శేఖర్, ఎస్.కె. మోయుద్దీన్, డాక్టర్ వాసం నవీన్ కుమార్ , రాజబాపు, రాములు, కరుణాకర్, లావణ్య తదితరులు క్రీడాకారులను అభినందించారు.

ఎల్ నీనోను ఎదుర్కోవాలంటే భూగర్భ జలాలు పరిరక్షించాలి







-వీబీ--జీ రామ్ జీ పథకం కింద పనులు వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

పాపన్నపేట,అక్టోబర్ 17:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో వివిజిరామ్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..పంటల సాగుకు నీటి కొరత లేకుండా,వర్షపు నీటిని ఒడిసిపట్టి అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకునేందుకు చేపడుతున్న ఫామ్ పాండ్ల నిర్మాణశీ,సామూహిక ఇంకుడుగుంతల నిర్మాణం,జలసిరి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫామ్ పాండ్ల నిర్మాణ పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత లోతు,ఎత్తు,పొడవులతో ఫామ్ పాండ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు.ప్రతి మండలంలో,ప్రతీ గ్రామ పంచాయతీలో ఐదు ఫామ్ పాండ్ల చొప్పున ఎంపిక చేసి,వాటి నిర్మాణ పనులను క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. నిర్మాణ పనులకు ప్రతిరోజూ ఎంత మంది కూలీలు హాజరవుతున్నారు.వారికి ఎంత మేర కూలి చెల్లిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూలీల హాజరును తప్పనిసరిగా నమోదు చేయడంతో పాటు, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో భూగర్భ జల మట్టాల పెంపు,నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వీబీ--జీ రామ్ జీ పథకం కింద అవసరమైన పనులను గుర్తించి,చేపట్టాలని సూచించారు.చెక్ డ్యామ్‌ల నిర్మాణం, మరమ్మతులు,ఇతర నీటి సంరక్షణ పనులకు సంబంధించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు,ఎంపీడీవో విష్ణువర్ధన్ రెడ్డి, తహసిల్దార్ సతీష్, సర్పంచ్ కుమ్మరి పద్మ జగన్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, అక్టోబర్, 17, తెలంగాణ పత్రిక.



వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో కొలువుదీరిన శ్రీ దుర్గాదేవి అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండపంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆది శ్రీనివాస్ అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత యాసంగిలో వరి సాగు తగ్గించాలి

-ప్రత్యేక అధికారి మహేష్ దత్ ఎక్కా

జగిత్యాల అక్టోబర్ 17: (తెలంగాణ పత్రిక)





సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రానున్న ఎనిమిది నెలలకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, తాగునీటికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ 2026--27 యాసంగి సీజన్‌లో వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ బెన్హూర్ మహేష్ దత్ ఎక్కా అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల కలెక్టర్లు చిత్రా మిశ్రా, బి. సత్య ప్రసాద్, కోయ శ్రీహర్ష, గరిమ అగర్వాల్‌లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని, కాలువ నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ వినియోగంపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోరు రీచార్జ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు కనీస మద్దతు ధర భరోసా కల్పించాలని తెలిపారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 7 శాతం తక్కువగా వర్షాలు నమోదయ్యాయని తెలిపారు. యాసంగిలో వరి సాగును 2.82 లక్షల ఎకరాల నుంచి 1.89 లక్షల ఎకరాలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఆయిల్ పామ్, కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నామని, నీటి సంరక్షణ పనులను వేగవంతం చేస్తున్నామని వివరించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 9 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, రాబోయే రెండు నెలల వరకు తాగునీటికి ఇబ్బందులు ఉండవని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తూ మొక్కజొన్న, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో సాధారణం కంటే 5 శాతం తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ ప్రస్తుతం కరువు పరిస్థితులు లేవని తెలిపారు. యాసంగిలో నీటి వనరులు సరిపోని ప్రాంతాల్లో వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులను మళ్లిస్తున్నామని పేర్కొన్నారు. విద్యుత్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో చర్యలు తీసుకున్నామని వివరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణం కంటే 5 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. యాసంగి 2026--27లో వరి సాగు విస్తీర్ణాన్ని 1.90 లక్షల ఎకరాల నుంచి 1.27 లక్షల ఎకరాలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. మొక్కజొన్న, శనగ, వేరుశనగ, ఆయిల్ పామ్, కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నామని, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. వచ్చే వేసవిలో తాగునీటి కొరత నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు. ఉపాధి హామీ నిధులతో నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని, మున్సిపాలిటీల్లో అమృత్ పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో నాలుగు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటర్ నమోదు హెల్ప్ డెస్క్ కార్యాలయం ప్రారంభం



సూర్యాపేట జిల్లా /తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ / అక్టోబర్ 17:

ఈ రోజు శనివారం సూర్యాపేట ఆర్డీవో కార్యాలయం యదుట, శివాలయం ప్రక్కన 21,37,38 వార్డులు కలిపి ఉమ్మడి నల్గొండ-ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా, పట్టభద్రుల ఓటర్ నమోదు హెల్ప్ డెస్క్ కార్యాలయం 37వ వార్డు కౌన్సిలర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బైరు శైలందర్ గౌడ్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, 21 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొలాగాని బాలు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ మహాషయులు ఉమ్మడి నల్గొండ,ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏఐసీసీ సభ్యులు, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గేలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి మాణిక్యం, మరియు 21,37,38వార్డుల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దుర్గా నవరాత్రి ఉత్సవాలు దసరా ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి

- పెగడపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

పెగడపల్లి మండలం అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక)



జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ శనివారం పెగడపల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు,నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు.ప్రస్తుతం జరుగుతున్న దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. మండపాల వద్ద భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని, మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా నేరాల నియంత్రణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. పాత నేరస్తుల కదలికలను గమనిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఎస్పి వెంట ఎస్.ఐ కుమార స్వామి ఉన్నారు.

వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి: బీజేపీ డిమాండ్.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 17.



యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని సబ్‌స్టేషన్ వద్ద బీజేపీ రాష్ట్ర పిలుపు, జిల్లా ఆదేశాల మేరకు రూరల్, టౌన్ అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి, డబ్బికారి సాహేష్ ఆధ్వర్యంలో విద్యుత్ వోల్టేజ్ సమస్యపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ మాట్లాడుతూ, తక్కువ వోల్టేజ్ కారణంగా రైతుల మోటార్లు కాలిపోతున్నాయని, చేతికొచ్చిన పంటలు ఎండిపోతూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి ఏర్పడిందని, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్‌స్టేషన్ ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల చొక్కారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లికాడి బసవయ్య, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి 299 డివిజన్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ గా కుండ భానుచందర్

-రెండోసారి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు

మేడ్చల్ అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

గుండ్లపోచంపల్లి 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా రెండవసారి ఎన్నికైన సందర్భంగా కుండ భానుచందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తనను నమ్మి మరోసారి బాధ్యతలు అప్పగిం చిన పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రెండవసారి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి, హరివర్ధన్ రెడ్డికి, నక్క ప్రభాకర్ గౌడ్ కి, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చెన్నయ్య, టీపీసీసీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ మురళీ అన్న, మేడ్చల్ ఏ బ్లాక్ మాజీ అధ్యక్షులు పానుగంటి మహేష్ కు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. తనకు ఈ బాధ్యతను అప్పగి ంచిన నాయకుల నమ్మకాన్ని తప్పకుండ నిలబెట్టు కుంటూ, గుండ్లపోచంపల్లి 299 డివిజన్ లో కాంగ్రె స్ పార్టీ బలోపేతానికి, అలాగే ఎస్సీ సెల్ అభివృద్ధికి కృషి చేస్తానని కుండా భానుచందర్ అన్నారు, 29 డివిజన్లో ప్రజా సమస్యల పరిష్కారా నికి తన వం తు కృషి చేస్తానని కూడ పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకు లకు, కార్యక ర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు మరి యు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేస్తున్నట్లు కుండ భానుచంద ర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా నా పైన అందరి సహకారం, ఆశీస్సులు ఉండాలని కుండ భానుచందర్ కోరారు.

ఎస్ఐఆర్ పురోగతి, క్లెయిమ్స్ , అభ్యంతరాలపై సమీక్ష



కామారెడ్డి ,అక్టోబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి , హైదరాబాద్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పురోగతితో పాటు క్లెయిమ్స్ మరియు అభ్యంతరాల స్థితిగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్, సంబంధిత అధికారులకు నిర్దేశించిన మార్గదర్శకాలు మరియు సూచనలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ ఎన్. వై. గిరి, ప్రో డిప్యూటీ కలెక్టర్ శ్రీ రవితేజ, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీ రాజేశ్వర్ పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్





-పలు వార్డుల్లో ఏర్పాట్లను పరిశీలించిన ఎల్లంపేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్

మేడ్చల్ అక్టోబర్ 17 తెలంగాణ పత్రిక

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ప్రజలు ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపు కునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఎల్లంపేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్ సంబంధిత అధికారులకు సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిం చాలని ఆదేశించారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్, రాజబొల్లారం ప్రాంతాల్లో బతుకమ్మ పండుగ నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రదేశాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, విద్యుత్ దీపాల ఏర్పాటు తదితర అంశా లను పరిశీలించి, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనపై అధికారులకు పలు సూచనలు చేశారు. బతుకమ్మ పండుగలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున వేడుకలు జరిగే ప్రాంగణాలను ముందుగానే శుభ్రం చేయించాలని, పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పండుగ ప్రాంగణాల్లో తగినంత వెలు తురు ఉండేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడ ంతో పాటు తాగునీటి సదుపాయాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రజలు, మహిళలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడు చుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ప్రేమకు, మన సంస్కృ తి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని చైర్‌పర్స న్ పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ పండుగ ను ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల సౌకర్యమే లక్ష్యంగా ఎల్లంపేట్ మున్సిపాలిటీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. పండుగ సమయంలో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. బతుకమ్మ వేడుకలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

బతుకమ్మ, దసరా వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- రాజగోపాలపేట ఎస్ఐ టి.వివేక్

నంగునూరు, అక్టోబరు 17(తెలంగాణ పత్రిక):



సద్దుల బతుకమ్మ, దసరా పండు గలను ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట ఎస్ఐ టి.వివేక్ నంగునూరు మండల ప్రజలకు సూచించారు. పండుగ వేడుకల్లో మహిళలను గౌరవించాలని చెప్పారు. చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డీజే శబ్దాలతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని పేర్కొన్నారు. చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జనం సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే డయల్ 112కు ఫోన్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నేటి అవతారం గౌరి

-లెక్చరర్ ఉమాశేషారావు



కామారెడ్డి,అక్టోబర్ 17 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నవరాత్రులలో ఎనిమిదవ రో జుపూజించేనవదుర్గస్వరూపం శ్రీ మహాగౌరి అమ్మవారు. ఈ రోజును దుర్గాష్టమి లేదామహా ష్టమిగా కూడా అనేక సంప్రదా యాల్లో విశేషంగా జరుపుకుం టారు. మహాగౌరి అమ్మవారు పవిత్రతకు, శాంతికి, కరుణకు, మంగళప్రదమైన శక్తికి ప్రతీక. మహాగౌరి అమ్మవారి అవతార కథ పురాణ సంప్రదాయంప్రకా రం, పార్వతీదేవి పరమశివుని అనుగ్రహం కోసం దీర్ఘకాలం తపస్సు చేసింది. కఠినమైన తపస్సు కారణంగా ఆమె శ రీరం నల్లని ఛాయను పొం దిం దని కథనం.తరువాత పరమ శివుని అనుగ్రహంతో ఆమె దివ్యమైన తెల్లని కాంతితో ప్రకాశించిందని, అందువల్ల మహాగౌరి అనే పేరు వచ్చింది. తెల్లని వృషభంపై అధిరోహిం చి, శ్వేతవస్త్రాలను ధరించిన మహాగౌరి అమ్మవారు మనకు శుభాలను,శాంతినిప్రసాదించుగాక.మహాగౌరి అమ్మవారి తెల్ల ని రూపం మన అంతరంగంలో జ్ఞానం, శాంతి, పవిత్రత అనే దివ్యగుణాలు వికసించాలనే సందేశాన్ని అందిస్తుంది.మహా అంటే గొప్పది, పరమమైనది. గౌరి అంటే ప్రకాశవంతమైన, స్వచ్ఛమైన వర్ణం కలిగిన దేవి. ప్రాణమమ్ము దుర్గమ్మ

పాడి గేద విద్యుత్ షాక్ తో మృతి.

పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 17 .



పోతంగల్ మండల కేంద్రానికి చెందిన పబ్బ సుభాష్ ఆలియాస్ (సుబ్బు) అనే రైతు పాడిగేద విద్యుత్ షాక్ తో మృతి చెందిందని రైతు తెలిపారు. గేద ఖరీదు లక్ష 23వేలు ఉంటుందన్నారు . ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి రైతు కోరారు.

దాతల సహకారంతో నిత్యావసర సరుకులు, నగదు అందజేత

అపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వం
అక్టోబర్17ముందమర్రి

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని ప్రముఖ సామాజిక కార్యకర్త,ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి పేరం రాజశేఖర్ అన్నారు.పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన సునర్కర్ మల్లేష్ ప్రమాదవశాత్తు వెన్నెముకకు గాయమై మంచానికే పరిమితం కావడంతో ఆయన కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఈ విషయం తెలుసుకున్న పేరం రాజశేఖర్ దసరా పండుగ సందర్భంగా తన బృందంతో కలిసి మల్లేష్ ఇంటికి శనివారం వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.పండుగను సంతోషంగా జరుపుకునేందుకు దాతల సహకారంతో నిత్యావసర సరుకులు, నూతన దుస్తులతో పాటు కొంత నగదును అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా పేరం రాజశేఖర్ మాట్లాడుతూ.. అనుకోని ప్రమాదంతో జీవితం కష్టాల్లోకి నెట్టబడిన మల్లేష్ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దాతలు,సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకొచ్చి తమకు తోచిన సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంతపురి సునీల్‌కుమార్ ముద్దం పద్మారావు, వినోద్,ఎండీ.జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

లలితాత్రిపుర సుందరి దేవిగా వనదుర్గమ్మ..

-అంగరంగ వైభవంగా సాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
-తీరొక్క మొక్కులు చెల్లించుకుంటున్న భక్తజనం
-నేడు దుర్గాదేవిగా భక్తులకు వనదుర్గమ్మ దర్శనం

పాపన్నపేట, అక్టోబర్ 17:(తెలంగాణ పత్రిక)



భక్తులు కోరిన కోరికలు తీర్చే ఇంటి ఇలవేల్పుగా.. దేశంలోని రెండో వన దుర్గామాత ఆలయంగా.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఏడవ రోజైన శనివారం సప్తమి పురస్కరించుకొని వన దుర్గామాతను శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి ఈ రూపంలో, నారింజ రంగు చీర, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి నారింజ రంగు చీర, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మ దర్శనం కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



-నేడు వనదుర్గాదేవిగా భక్తులకు వనదుర్గమ్మ దర్శనం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజైన ఆదివారం వనదుర్గామాత దుర్గాదేవి రూపం, ఎరుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని అర్చకులు, ఆలయ సిబ్బంది పేర్కొన్నారు.

సర్వశక్తి దుర్గాదేవి వద్ద సామూహిక కుంకుమార్చన పూజలు

-కుంకుమార్చన పాల్గొన్న 100 మంది మహిళలు

ముధోల్:17అక్టోబర్(తెలంగాణ పత్రిక)



దేవి శరన్న నవరాత్రి ఉత్సవా లను పురస్కరించుకొ ని శనివారం మండల కేంద్రమైన ము ధోల్ లోని మహాలక్ష్మి గ ల్లీలో శ్రీ సర్వశక్తి దుర్గామాత వద్ద సా మూహిక కుంకు మార్చన పూజలను నిర్వహించా రు. ఈ సం దర్భంగా వేద పండితులు ప్రణీత్ మహా రాజ్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణాల మధ్య కుం కు మార్చన పూజలను నిర్వహించారు. ముందు గా దుర్గాదేవికి మొక్కులను చెల్లించుకొని సుమారు 100 మంది మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకు మార్చన పూజలలో పాల్గొన్నారు. దీంతో అమ్మవారి దయతో గ్రామస్తు లందరూ అష్టైశ్వర్యాలు,ఆ యురారోగ్యా ల తో ఉంటూ పా డిపంటలు సమృద్ధిగా పండా లని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం మహిళలంద రికీ కుంకుమార్చన పూజ విశిష్టతను తెలియజేశా రు. సామూహిక కుంకుమార్చన పూజలు పాల్గొని



మహిళలందరికీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను సభ్యులు చేశారు. ఈ కార్యక్రమం లో మహిళలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు

ఉద్యమకారుల అలైబలై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

-కోఆర్డినేటర్ మడుపు వేణుగోపాలరావు
-అమరవీరుల స్తూపం వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నంఅక్టోబర్ 17(తెలంగాణ పత్రిక):-



ఇబ్రహీంపట్నం ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద 25వ తేదీన జరిగే ఉద్యమకారుల అలైబలై కార్యక్రమాన్ని జయప్ర దం చేయాలని కోరుతూ శనివారం నియోజకవర్గం కేంద్రంలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది.ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాచం సత్యనారా యణ ఆధ్వర్యంలో జరగబోయే నాగోల్ శుభం ఫంక్షన్ హాల్ లో ఉద్యమకారులు అలైబలై కార్యక్ర మంలో అన్ని ఉద్యమ సంఘాలు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు,తొలిదశ మలిదశ తెలంగాణ ఉద్యమకారులంతా పాల్గొ నాలని కన్వీనర్ బండి మహేష్ కోరారు.ఈ సందర్భంగా గోడపత్రికను ఆవి ష్కరించడం జరిగింది.కోఆర్డినేటర్ మడుపు వేణుగోపా లరావు మాట్లాడుతూ ప్రభుత్వము అధికారంలోకి రావ డానికి ముందు ఉద్యమకారులకు అనేక హామీలను ఇచ్చిందని,ఆ హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు.ఈనెల 25న జరిగే కార్యక్రమం ద్వారా ఉద్యమకారుల ఐక్యతను శక్తిని చాటాలని ఆయన ఉద్యమకారులందరికి పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు వినోద్ కుమార్ గుప్తా,తాళ్ల వెంకటేష్ గౌడ్,ఆముదాల యాదగిరి, మండల సమన్వయకర్తలు సుధాకర్, మడుపు గోపాల్,మంచాల మండల నాయకులు నూతన గంటి శేఖర్,యాచారం నాయకులు నారిమల యాదయ్య,వెంకటేష్ యాదవ్,ఉద్యమకారులు గాజుల గోపాల్,భర్తకి రాజు,జహీర్ భాయ్,లక్ష్మీపతి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

తెలంగాణ పత్రిక ప్రతినిధి, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు దుండిగల్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల సర్కిళ్ల పరిధిలో ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు సర్కిల్ లలో సంప్రదాయబద్ధంగా కొనసాగాయి.

దుండిగల్ సర్కిల్ పరిధిలో...


ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ (డీసీ) మనికరన్ మాట్లాడుతూ.. తెలంగాణలో బతుకమ్మ పండుగను ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఒకచోట చేరి బతుకమ్మలను పేర్చి, ఆడుతూ పాడుతూ వేడుకల్లో పాల్గొనడం తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకతను చాటుతుందన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రతి పండుగను ప్రజలంతా ఐకమత్యంతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

జీడిమెట్ల సర్కిల్ పరిధిలో...

జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. మహిళలు, చిన్నారులు, పెద్దలు కలిసి సంప్రదాయ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడటం పండుగకు మరింత శోభను తీసుకొస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి వేడుకలు ఉద్యోగులు, సిబ్బంది మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని చాటుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పండుగలను సంతోషంగా జరుపుకుంటూ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు.

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో...

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోనూ బతుకమ్మ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు, సిబ్బంది సంప్రదాయబద్ధంగా ఆడిపాడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ప్రతి ఏడాది మరింత ఉత్సాహంగా నిర్వహించుకోవాలనే ఆకాంక్షను అధికారులు వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో మూడు సర్కిళ్లకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేటలో ప్రభుత్వ భూమికి రక్షణ కరువు!

-సర్వే నంబర్ 82లో ఆక్రమణ యత్నాలు జరుగుతున్నాయంటూ బీజేపీ ఆరోపణ

-ప్రభుత్వ స్థలం బోర్డు తొలగింపు.. విద్యుత్ మీటర్ ఏర్పాటు

-ఫెన్సింగ్ వేసి ప్రజావసరాలకు వినియోగించాలని డిమాండ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17:

ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, దీంతో విలువైన స్థలాలు ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని బీజేపీ నాయకులు ఆరోపించారు. బాచుపల్లి మండలం నిజాంపేట పరిధిలోని సర్వే నంబర్లు 82, 83, 84, 85లో సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు పేర్కొంటూ.. అందులో సర్వే నంబర్ 82లోని స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గతంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిగా గుర్తించి బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం ఆ బోర్డు తొలగించడంతో పాటు స్థలంలో మట్టి పోసి చదును చేస్తున్నారని, విద్యుత్ మీటర్ కూడా ఏర్పాటు చేశారని బీజేపీ నాయకులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ అధికారులు, నిజాంపేట కమిషనర్ వెంటనే స్పందించి భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు.

గతంలో బోర్డు ఏర్పాటు...!!

బీజేపీ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం.. 2020లో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటైన తర్వాత పరిధిలోని ప్రభుత్వ భూములను పరిరక్షించి ప్రజల అవసరాలకు వినియోగించాలని పార్టీ నాయకులు పలుమార్లు సంబంధిత





అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ క్రమంలో సర్వే నంబర్ 82లోని సుమారు 14 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత భాగాన్ని పార్కుగా అభివృద్ధి చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అయితే అదే సర్వే నంబర్‌లోని మరో భాగాన్ని వేరే సర్వే నంబర్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారనే విషయాన్ని గతంలో బాచుపల్లి రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అప్పటి తహసీల్దార్ నిర్మల ఈ స్థలం ప్రభుత్వ భూమి అని పేర్కొంటూ అక్కడ సూచిక బోర్డు ఏర్పాటు చేసినట్లు బీజేపీ నాయకులు గుర్తుచేశారు. అయితే ఆ తర్వాత స్థల పరిరక్షణపై నిరంతర పర్యవేక్షణ లేకపోవడంతో రాత్రివేళల్లో మట్టి పోసి భూమిని చదును చేస్తున్నారని ఆరోపించారు.

బోర్డు తొలగింపు.. విద్యుత్ మీటర్ ఏర్పాటు

ప్రస్తుతం స్థలంలో ప్రభుత్వ భూమి అని సూచించే బోర్డు కనిపించకపోవడం, విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయడం పలు అనుమానాలకు తావిస్తోందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించకపోతే అక్కడ నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమికి సంబంధించిన రెవెన్యూ, రిజిస్ట్రేషన్ రికార్డులను పరిశీలించి, స్థల హద్దులను నిర్ధారించాలని కోరారు.

ప్రజావసరాలకు వినియోగించాలి

ప్రభుత్వ భూమిని కాపాడటంతో పాటు దానికి పటిష్ఠమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, భూమి వివరాలతో కూడిన బోర్డును తిరిగి ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. నిజాంపేట పరిధిలో పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ స్థలాలను పార్కులు, ఇతర ప్రజోపయోగ అవసరాలకు వినియోగించాలని కోరారు. ఈ నేపథ్యంలో బీజేపీ స్థానిక అధ్యక్షుడు భిక్షపతి యాదవ్, ఎస్సీ మోర్చా జనరల్ సెక్రటరీ దాసి నాగరాజు క్షేత్రస్థాయిలో పర్యటించి స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అధికారుల స్పందన, భూమికి సంబంధించిన అధికారిక రికార్డులు అందుబాటులోకి వచ్చిన తర్వాతే స్థల హక్కులు, ఆక్రమణ ఆరోపణలపై స్పష్టత రానుంది.

ప్రభుత్వానికి ముందు చూపు లేకనే విద్యుత్ కోతలు

-ఈ పంట కి నీళ్ళు ఇవ్వాలి, యాసంగి పంటకి పణాళిక తయారు చేయాలి

-లేకపోతే త్రాగు నీటికి కూడా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంది

-కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి ,అక్టోబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రైతులకు కోతలు లేని నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనత పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మరియు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు



తిరుపతి రెడ్డి ల ఆధ్వర్యంలో సబ్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా చేయటం జరిగింది. అనంతరం విద్యుత్ ఎస్ ఈ కి సాల్య నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు, బీజేఎల్పీ ఉపనేత శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ముందు చూపు లేకనే రైతులు విద్యుత్ కోతలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎలెనినో వల్ల సమస్య ఉంటుందని 6 నెలల ముందే తెలిసినా ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టలేదనీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కాళేశ్వరం పేరిట గత ప్రభుత్వాన్ని విమర్శించడం పై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యల పరిష్కారంపై పెట్టడం లేదనీ అన్నారు. ఈ పంట కి నీళ్ళు తప్పనిసరిగా ఇవ్వాలనీ , యాసంగి పంటకి క్యాబ్ ప్రణాళిక ఇప్పుడే తయారు చేయాలనీ డిమాండ్ చేశారు. లేకపోతే త్రాగు నీటికి కూడా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందనీ అన్నారు.

ఈదు బోడు మట్టి తవ్వకాలను నిలిపివేయాలి

-అనుమతులు రద్దు చేయాలి.. పర్యావరణాన్ని కాపాడాలి: డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్

ఆత్మకూరు, అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక):

నాగ్‌పూర్--విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం పెద్దాపూర్ శివారులోని అక్కంపేట--నాగయ్యపల్లి గ్రామాల సరిహద్దులో ఉన్న ఈదు బోడు నుంచి మట్టి తరలింపును తక్షణమే నిలిపివేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గ్రామస్తులు, అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, మైనింగ్ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ సర్వే నంబర్ 950లోని 9 ఎకరాల 35 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఈదు బోడు పర్యావరణానికి, వృక్ష సంపదకు,





వన్యప్రాణులకు నిలయమని తెలిపారు. గతంలో ఆరు ఎకరాలను దళిత వితంతువులకు పండ్ల తోటల పెంపకం కోసం కేటాయించగా, మిగిలిన స్థలంలో బీసీ స్మశానవాటిక, డంపింగ్ యార్డు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మట్టి తవ్వకాలతో పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో పాటు దళిత మహిళల ఉపాధి, స్మశానవాటికకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైవే నిర్మాణానికి అవసరమైన మట్టిని సమీపంలోని చెరువుల నుంచి తరలించాలని, ఈదు బోడు తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, అధికారులు, మూడు గ్రామాల సర్పంచులు స్పందించి తవ్వకాలను నిలిపివేయాలని, లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, బీఆర్ఎస్ నాయకుడు నేరెళ్ల బస్వారెడ్డి, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు మాదాసి దేవరాజు, ఎంఆర్‌పీఎస్ గ్రామ అధ్యక్షుడు మాదాసి ఎర్ర సూరయ్య, మాదాసి ప్రభాకర్ మాదిగ, ధర్మ సమాజ్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాదాసి రాజు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో కరెంటు కోతలపై బీఆర్ఎస్ నిరసన - సబ్ స్టేషన్ ముందు ఆందోళన

-కాళేశ్వరం నీళ్లున్నా.. పంటకు నీళ్ల కరువే - కాంగ్రెస్ సర్కార్ పై బీఆర్ఎస్ ఆగ్రహం

-సొంత ఊరిలో రైతులు ఏడుస్తున్నా ఎమ్మెల్యేకు పట్టదా? - ఆది శ్రీనివాస్ పై చల్మెడ విమర్శలు

వేములవాడ, అక్టోబర్, 17, తెలంగాణ పత్రిక.

కాళేశ్వరం జలాలు వృధాగా పోతున్నా సాగునీరు ఇవ్వకపోగా, కష్టపడి రైతులు వేసుకున్న పంటకు కనీసం నాణ్యమైన కరెంటు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు తీవ్రస్థాయిలో విమర్శించారు. వేములవాడ – చెక్కపల్లి రోడ్డులోని సబ్ స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు.నీళ్లున్నా పంటలకు తడి లేని పరిస్థితి. ప్రభుత్వం సూచించిన సన్నరకం వరి సాగు చేసిన





రైతులకు పంట ఇప్పుడు చేతికొచ్చే దశలో ఉందని, ఇలాంటి సమయంలో విద్యుత్ కోతలు విధిస్తే రైతుల శ్రమ వృధా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రుద్రంగి, కోనరావుపేట మండలాల్లో పొలాల్లో నీరు ఉన్నా మోటార్లు నడపడానికి కరెంటు అందకపోవడం బాధాకరమన్నారు. బొగ్గు కొరతపై ప్రశ్నలు. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు, విద్యుత్ ఉత్పత్తి పరిస్థితులపై ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిందని అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ తో పాటు ఇతర కేంద్రాల నిర్వహణకు అవసరమైన బొగ్గు నిల్వలు అందుబాటులో ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మౌనంపై ఆగ్రహం. వేములవాడ నియోజకవర్గంలో రైతులు కరెంటు కోతలతో ఇబ్బంది పడుతున్నా స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సొంత గ్రామమైన రుద్రంగిలోనే రైతులు పంటలను కాపాడుకోలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారని విమర్శించారు.రైతుల పట్ల ప్రేమ ఉంటే పంట చేతికొచ్చే వరకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

బతుకమ్మ పాటకు రాష్ట్రస్థాయి గుర్తింపు..

-ఆరేపల్లి బిడ్డకు మూడో బహుమతి!

-దర్శకత్వం వహించి నటించిన దొడ్లే మనీషా పాటిల్‌కు అరుదైన గౌరవం..



పాపన్నపేట , అక్టోబర్ 17:(తెలంగాణ పత్రిక)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ పాటల పోటీల్లో ఆరేపల్లి గ్రామానికి చెందిన దొడ్లే మనీషా పాటిల్ సత్తా చాటారు. తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన బతుకమ్మ పాటల పోటీల్లో ఆమె దర్శకత్వం వహించి, నటించిన ‘బుజ్జి బతుకమ్మ’ పాటకు మూడో బహుమతి లభించింది.ఎల రాష్ట్రస్థాయిలో ‘బుజ్జి బతుకమ్మ’ పాటకు గుర్తింపు లభించడంతో ఆరేపల్లి గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. తమ గ్రామానికి చెందిన మనీషా పాటిల్ ప్రతిభకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రజిత రాజశేఖర్‌తో పాటు గ్రామ ప్రజలు మనీషా పాటిల్‌ను అభినందించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పాటకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

బతుకమ్మ నిమజ్జన ఘాట్లను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్



జగిత్యాల అక్టోబర్ 17(తెలంగాణ పత్రిక)

జగిత్యాల పట్టణంలో బతుకమ్మ నిమజ్జనాన్ని పురస్కరించుకొని వివిధ నిమజ్జన ఘాట్ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్‌తో కలిసి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, బతుకమ్మ నిమజ్జనానికి వచ్చే మహిళలు, భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపడుతున్నట్లు తెలిపారు. నిమజ్జన ఘాట్ల వద్ద పారిశుధ్యం, లైటింగ్‌తో పాటు ప్రజల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ప్రత్యేక కృషితో ధరూర్ వాగులోకి నీటిని విడుదల చేయించడం జరిగిందని చైర్‌పర్సన్ తెలిపారు. అందుకు శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. 6,7,8,9 వ వార్డులకు చెందిన ప్రజలు ధరూర్ వాగు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ఘాట్లలో బతుకమ్మ నిమజ్జనం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ప్రజలందరూ అధికారులకు సహకరిస్తూ, సురక్షితంగా బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని కోరారు.ఈ పర్యవేక్షణలో కౌన్సిలర్లు చీటి లక్ష్మీనారాయణ, వేముల శ్రీనివాస్, క్యాదాసు నవీన్, రాగుల ప్రదీప్, వానరాసి మల్లవ్వ తిరుమలయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కిరణ్, రాజేంద్ర ప్రసాద్, ఏఈ కిరణ్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ వేడుకలకు ముస్తాబైన లోతుకుంట తండా

బొంరాస్‌పేట్ (అక్టోబర్ 17) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

బొంరాస్‌పేట్ మండలం లోతుకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామ మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ వేడుకల్లో పాల్గొననున్నారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేయనున్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొననుంది. సద్దుల బతుకమ్మ వేడుకల్లో గ్రామంలోని ప్రతి ఒక్కరూ పాల్గొని పండుగను విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ శాంతిబాయి కోరారు. మహిళలు, యువతులు, గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలందరి సహకారంతో సద్దుల బతుకమ్మ పండుగను ఐకమత్యంతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.



తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 17.

శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గచ్చిబౌలి ఎస్బిఐ ఆర్డి ఎదురుగా హెచ్సీయూ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ సమీపంలో గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అండ్ నాగదేవతా దేవాలయంలో 16వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొని రేణుక ఎల్లమ్మ మరియు నాగ దేవత లను దర్శించుకుని యావత్ ప్రజానీకమంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు పడాలి పాడిపంటలు బాగుండాలి దేశ ప్రజలందరూ ఐక్యమత్యంతో కలిసి ఉండాలి అని అమ్మవారిని వేడుకున్నారు.అందరిపై ఆ దేవత దీవెనలు ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమనిర్వహకులు జగదీశ్ ప్రేమ్ కుమార్ శ్రీనివాస్ వినెయ్య ప్రసాద రాహుల్ చంద్రమోహన్ దైవిక్ వేణు జీవన కమిటీ సభ్యులు, వినయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, నారాయణ, హెచ్ సి యు టెలికం కాలనీ పెద్దలు మహిళలు సోదరులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని దుర్గామాతకు ఘనంగా పూజలు చేశారు అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొని అమ్మవారి యొక్క తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎన్ ఎన్ రెడ్డి టెక్నోల్స్ అండ్ మెయిన్ బోటిక్ నల్లపరెడ్డి కుశలసింహారెడ్డి మౌలానా అండ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అభ్యుదయ యూత్ నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షుడిగా చెవ్వగొని వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 17.

యాదాద్రి బోనగిరి జిల్లా. చౌటుప్పల్, అక్టోబర్ 17: చౌటుప్పల్ పట్టణంలోని రామ్‌నగర్‌లో అభ్యుదయ యూత్ నూతన కమిటీని శనివారం ప్రకటించారు. కమిటీ గౌరవ సలహాదారులు చెరుకు అశోక్ గౌడ్, వర్కాల వెంకట్ కుమార్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు తూర్పునూరి బాబుగౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అభ్యుదయ యూత్ అధ్యక్షుడిగా చెవ్వగొని వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా మార్గం నరసింహ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా తూర్పునూరి లింగస్వామి గౌడ్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా వెంకటేష్ గౌడ్, కార్యదర్శిగా తరపునూరి చిన్న మల్లేష్ గౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శిగా వర్కాల జయరాం గౌడ్ బాధ్యతలు చేపట్టారు. సలహా కార్యదర్శిగా చెవ్వగొని రమేష్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా చెరుకు రాము గౌడ్, సాంస్కృతిక కార్యదర్శులుగా తూర్పునూరి సాయిలు గౌడ్, బాలగోని రాంప్రసాద్ గౌడ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా తరపునూరి వెంకటేష్ గౌడ్, బెదరకోట వెంకటేష్, ఉష్కాకుల శ్రీశైలం గౌడ్, బందారం శివగౌడ్, చెరుకు సాయి గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, ఓదరి రాకేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చెవ్వగొని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కమిటీ ఏర్పాటుకు సహకరించిన పెద్దలకు, కాలనీవాసులకు, సీనియర్ యువజన సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తరపునూరి పెద్ద మల్లేష్ గౌడ్, బాలగోని నరసింహ గౌడ్, తూర్పునూరి జంగయ్య గౌడ్, విశ్వరూపం చారి, చెవ్వగొని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో కోలాటం సందడి.. మహిళల నృత్యాలతో మార్మోగిన మెట్లకుంట

బొంరాస్‌పేట్ (అక్టోబర్ 17) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

బొంరాస్ పేట్ మండలంలోని మెట్లకుంట గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రుల సందర్భంగా అమ్మవారి మండపం వద్ద మహిళలు సంప్రదాయ కోలాటం పాటలతో అలరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటం ఆడుతూ, పాటలు పాడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. అమ్మవారి సన్నిధిలో మహిళల కోలాటం, పాటలు, నృత్యాలతో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు బృందాలుగా ఏర్పడి కోలాటం ఆడడంతో గ్రామంలో సందడి నెలకొంది. చిన్నారులు, యువతులు సైతం ఉత్సాహంగా పాల్గొని నవరాత్రి వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చారు. ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను ఆకట్టుకుంటున్నాయి. మహిళలు సంప్రదాయాలను కాపాడుతూ భక్తితో కోలాటం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని భక్తులు కోరుకుంటున్నారు.

ప్రకాశం స్టేడియం నందు వైభవముగా సింగరేణి బతుకమ్మ సంబురాలు ఫ్యామిలీ డే వేడుకలు









భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 17

సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యం లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని శుక్రవారం ప్రకాశం స్టేడియం నందు వైభవముగా సింగరేణి బతుకమ్మ ఫ్యామిలీ డే సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో సింగరేణి సేవా సమితి సభ్యులు మహిళలు బతుకమ్మ ఆటాపాటలలో పాల్గొన్నారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ ఉ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాలతి సూర్యనారాయణ, ఎం.పద్మ తిరుమల రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందని అన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఒక్కొక్క రోజుకి ఒక్కొక్క పేరుతో ముద్దుగా పిలుచుకుంటారని, ఈ రోజు బతుకమ్మను వేపకాయల బతుకమ్మ అంటారని, ఆఖరున సద్దుల బతుకమ్మ తో ఈ సందోహం పూర్తవుతుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా కూడా అన్ని ఏరియాలలో తెలంగాణ నేపథ్యం, సాంస్కృతిక వైవిధ్యం ని ప్రతిబింబించేలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపి ఈ బతుకమ్మ సంబురాలను ప్రారంభిస్తున్నట్లు లాంఛనంగా ప్రకటించారు. మహిళలు గౌరమ్మను పూజిస్తూ ప్రకృతి విపత్తుల నుంచి అందరినీ కాపాడాలని ఆకాంక్షిస్తూ గౌరీ దేవికి పూజలు చేస్తారన్నారు. ప్రకృతి లో లభించే పూలను పూజిస్తూ ఆరాధించే ఏకైక పండుగ ఇదేనని అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ 40 మందికి ప్రోత్యహక బహుమతులు దానితో పాటు 14 సేవా సెంటర్లలో ఉత్తమ బతుకమ్మలుగా ఎంపిక చేసిన వాటికి కూడా ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతుల ప్రదానం చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ – సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిలుగా మాలతి సూర్యనారాయణ, ఎం.పద్మ తిరుమల రావు, ఏఐటియూసి నాయకులు రాము, ఐఎన్టియూసి నాయకులు భాస్కర్, సిఎంఓఏఐ జాయింట్ సెక్రెటరీ కె.కమలాకర్, జి.నాగ బిందు కిరణ్ కుమార్, బి.జయా మురళీధర రావు, కే.సుజాత అజయ్ కుమార్, జి. సుజాత రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, సేవా సెక్రెటరీ మాధవీ స్వర్ణ లత, సేవా కో ఆర్డినేటర్లు, అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది, సేవా సభ్యులు పాల్గొన్నారు.

కల్లూరులో బతుకమ్మ వేడుకలు పాల్గొన్న పోచారం





పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 17.

పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామ సర్పంచ్ చెన్నూరు రామిరెడ్డి ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలతో గొబ్బియలను వేస్తూ బతుకమ్మను ఆడారు. ఈ వేడుకల సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఆడపడుచులకు తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. రంగు రంగుల పూలతో పేర్చి మహిళలు నూతన వస్త్రాలను ధరించి గ్రామంలో బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం పట్ల మహిళలు సంతోషంగా ఉంటూ ఒకరినొకరు బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెన్నూరి రామిరెడ్డి ఉప సర్పంచ్ దశరథ్ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి తిమ్మయ్య గారి భూపాల్ రెడ్డి మాజీ జిల్లా కోఆప్షన్ నెంబర్ సిరాజుద్దీన్ ఓలే లింగప్ప వెంకటరెడ్డి లక్ష్మణ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బసవంతరావు పటేల్ రాజు అధికారులు తహసిల్దార్ సందీప్ ఎంపీడీవో చందర్ గ్రామ మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో సహకార శాఖ చైర్మన్ దామోదర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ నత్తి వెంకటేశానికి ఘన సన్మానం




తెలంగాణ పత్రిక జగిత్యాల:


తెలంగాణ ప్రభుత్వ సహకార శాఖ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన దామోదర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్‌గా నియమితులైన నత్తి వెంకటేశానికి జగిత్యాలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు గజెంగి నందయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొలాస గ్రామ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మిల్కూరి శంకరయ్య, 14వ వార్డు సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పోడేటి లక్ష్మణ్(14 వార్డు), మాజీ ఉపసర్పంచ్ షాహిద్, కుర్మ గంగాధర్(సీనియర్ కాంగ్రెస్ నాయకుడు), కాంగ్రెస్ నాయకుడు జైరాం సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దార్నేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన దామోదర్‌రావు, నత్తి వెంకటేశాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో వారు ప్రజలకు, సహకార రంగానికి మరింత సేవలందిం చాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

- దామోదర్‌రావు -- తెలంగాణ ప్రభుత్వ సహకార శాఖ చైర్మన్
- నత్తి వెంకటేశం -- పీఏసీఎస్ డైరెక్టర్
- సంజయ్ కుమార్ -- ఎమ్మెల్యే
- గజెంగి నందయ్య -- జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు
- మిల్కూరి శంకరయ్య -- పొలాస గ్రామ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు
- పోడేటి లక్ష్మణ్ -- 14వ వార్డు సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు
- షాహిద్ -- మాజీ ఉపసర్పంచ్
- కుర్మ గంగాధర్ -- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు
- జైరాం సురేష్ -- కాంగ్రెస్ నాయకుడు
- దార్నేని వెంకన్న -- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు

దుర్గామాత నవరాత్రుల సందర్భంగా అన్నప్రసాద వితరణ





తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజక వర్గం అక్టోబర్ 17.

శేరిలింగంపల్లి దసరా శరన్నవరాత్రుల సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కార్యాలయం వద్ద శ్రీ దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నేడు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు శ్రీ శ్రీనివాస్ గౌడ్ , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వి. జగదీశ్వర్ గౌడ్ , శేరిలింగంపల్లి బీజేపీ ఇంచార్జ్ ఎం. రవికుమార్ హాజరయ్యారు. వీరితో పాటు వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, శేరిలింగంపల్లి ప్రాంత ప్రముఖులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అన్నదానం మహాదానం అనే స్ఫూర్తితో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తులలో ఆధ్యాత్మిక భావనను, సేవాభావాన్ని చాటిచెప్పింది.

జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, కొబ్బరికాయ కొట్టి బతుకమ్మ ఆటలను ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆటల్లో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే ఈ



పండుగ మన సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. ఇటువంటి వేడుకలు మహిళల్లో ఐక్యతను, పరస్పర స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆనంతరం ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసిన కమిటీ సభ్యులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, డీఆర్‌డీఏ అధికారి దామోదర్ రెడ్డి, అదనపు డీఆర్‌డీఏ అధికారి విజయలక్ష్మి, వెంకటేష్, టీజీవో అధ్యక్షుడు దేవేందర్, టీజీవో కార్యదర్శి సాయిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ముందు చూపు లేకనే విద్యుత్ కోతలు

-ఈ పంట కి నీళ్ళు ఇవ్వాలి, యాసంగి పంటకి ప్రణాళిక తయారు చేయాలి

-లేకపోతే త్రాగు నీటికి కూడా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంది

-కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి ,అక్టోబర్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రైతులకు కోతలు లేని నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మరియు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ల ఆధ్వర్యంలో సబ్ డివిజన్



కార్యాలయం ముందు ధర్నా చేయటం జరిగింది. అనంతరం విద్యుత్ ఎస్ ఈ కి సాల్య నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు, బీజేఎల్పీ ఉపనేత శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ముందు చూపు లేకనే రైతులు విద్యుత్ కోతలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎలెనినో వల్ల సమస్య ఉంటుందని 6 నెలల ముందే తెలిసినా ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టలేదనీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కాళేశ్వరం పేరిట గత ప్రభుత్వాన్ని విమర్శించడం పై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యల పరిష్కారంపై పెట్టడం లేదనీ అన్నారు. ఈ పంట కి నీళ్ళు తప్పనిసరిగా ఇవ్వాలనీ , యాసంగి పంటకి క్యాబ్ ప్రణాళిక ఇప్పుడే తయారు చేయాలనీ డిమాండ్ చేశారు. లేకపోతే త్రాగు నీటికి కూడా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందనీ అన్నారు.

అక్టోబర్ 31న ఐలు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

-ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు అక్టోబర్ 23న దేశవ్యాప్త నిరసనలు

తెలంగాణ పత్రికా వలిగొండ మండలంఅక్టోబర్ 16:

ఈ నెల 31న నిర్వహించనున్న ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) యాదాద్రి భువనగిరి జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది మామిడి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. భువనగిరిలో నిర్వహించిన ఐలు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బొల్లేపల్లి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని, శాంతియుతంగా నిరసన తెలిపే విద్యార్థులు, యువత, మహిళలు, మీడియా



ప్రతినిధులపై దాడులు, అక్రమ అరెస్టులు చేయడం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు విరుద్ధమని విమర్శించారు. జాతీయ జెండాను ప్రదర్శించినందుకు యువతను నిర్బంధించడాన్ని, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలకు సంబంధించిన ఆంక్షలను ఆయన ఖండించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియతో పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, బలహీనవర్గాల ఓటు హక్కుకు నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛ, నిరసన హక్కు, ఓటు హక్కులను పరిరక్షించేందుకు న్యాయవాదులు, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఐలు జాతీయ కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 23న నిర్వహించనున్న దేశవ్యాప్త శాంతియుత నిరసన కార్యక్రమాలను యాదాద్రి భువనగిరి జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐలు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్, జిట్ట భాస్కర్ రెడ్డి, పిడుగు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామలో ఘనంగా జరిగినచండీ హోమం

-మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు

-పాల్గొన్న గ్రామ సర్పంచ్‌తో పాటు భక్తులు

కామారెడ్డి, అక్టోబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం జనగామ గ్రామంలో శనివారం దుర్గామాత మండపం వద్ద చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల పఠనం, పూజారుల మంత్రోచ్ఛరణలతో మండపం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. బ్రాహ్మణ పండితులు విట్టల్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య చండీ హోమాన్ని



శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, లోకకల్యాణం, గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని భక్తులు ప్రార్థించారు. హోమ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామంలో ఆధ్యాత్మిక భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐకమత్యం, సోదరభావం మరింత బలపడేలా ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు దోహదపడతాయని గ్రామస్థులు పేర్కొన్నారు. చండీ హోమం సందర్భంగా దుర్గామాత మండపం వద్ద భక్తుల సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, నారాయణరెడ్డి, మధు, కాశిరెడ్డి, శివరాత్రి రాంచంద్రం, శివరాత్రి లక్ష్మీనారాయణ, ప్రవీణ్, రాజేందర్, అన్వేష్ గౌడ్,రవి, బాపురెడ్డి, శ్రీనివాస చారి తదితరులతో పాటు సుమారు 50 మంది భక్తులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు తీవ్ర విమర్శలు.. నీళ్ల విషయంలో తెలంగాణకు రేవంత్‌రెడ్డి ద్రోహం..!

నీళ్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ సీఎంగా ఉన్నంత కాలం ఏపీ పాలకులు ఏమీ మాట్లాడలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకే వారు కొత్త ప్రతిపాదనలు తెచ్చారన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రేవంత్ సర్కారుపై పలు విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి నీటిని విడిచిపెడితే, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు ఒడిసిపట్టారని హరీశ్?రావు అన్నారు. అత్యంత ముఖ్యమైన నీళ్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని హరీశ్?రావు ప్రశ్నించారు. ఎల్?నినో పేరు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకుంటుందని మండిపడ్డారు. దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు ఉన్నా మూడింటిని మాత్రమే ఆన్ చేశారని, అన్నింటిని నడిపిస్తే వరంగల్?కు కరవు వచ్చేది కాదన్నారు. ఆంధ్రప్రదేశ్? రాష్ట్రంలో కన్నా తెలంగాణలో ఎక్కువ వర్షాలు పడినప్పటికీ కరవు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. గోదావరి-కావేరి పేరుతో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని, బనకచర్ల, నల్లమలసాగర్ ఫెయిల్ కావడంతో కావేరి పేరుతో కుట్ర జరుగుతోందని హరీశ్?రావు విమర్శించారు. ఏపీ ఏం చేస్తున్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మౌనం వహిస్తోందని, రేవంత్ వచ్చాక పోలవరం ద్వారా అనుసంధానించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

చంద్రబాబు లేఖ తెలంగాణ హక్కులకు మరణశాసనం

చంద్రబాబు లేఖ తెలంగాణ హక్కులకు మరణశాసనం లాంటిదని హరీశ్?రావు అన్నారు. పోలవరం నుంచి నీరు తరలించాలని లేఖలో చంద్రబాబు స్పష్టంగా చెప్పారన్నారు. అనుసంధానంలో తెలంగాణకు లబ్ధి ఉండకూడదని అంటున్నారని, బొల్లాపల్లిలో 150 టీఎంసీలు నింపుకుంటే తెలంగాణ ఏం కావాలని ప్రశ్నించారు. "గోదావరి, కావేరి అనే ముసుగులో మొత్తం గోదావరి నదిని కబలించే ప్రయత్నం చేస్తున్నారు. నదీ జలాలను తెలంగాణ నోరు కొట్టి ఏపీకి తరలించే ప్రయత్నం జరుగుతోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా పెదవులు మూసుకుని దాసోహమైంది. కల్వకుర్తిలో 35 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉంటే కేవలం 13 టీఎంసీలు ఎత్తిపోసి మిగతా నీళ్లు ఇవాళ ఏపీకి దారాదత్తం చేశారు. ప్రతిపక్షంపై బురదజల్లి మీరు చేసిన తప్పుల నుంచి తప్పించుకోలేరు" అని హరీశ్?రావు ధ్వజమెత్తారు.

అలా చేస్తే హక్కులను కాలరాసినట్లే

పోలవరం నుంచి నీరు తీసుకెళ్తామంటే రేవంత్ ప్రభుత్వం స్పందించడం లేదని, పోలవరం ద్వారా అనుసంధానిస్తే మన హక్కులు, నీళ్లు కోల్పోతామన్నారు. తెలంగాణకు అదనంగా నీళ్లు రావాల్సింది పోయి.. ఉన్న నీళ్లు పోతాయన్నారు. ఆ విధంగా చేయడం రాష్ట్రానికి ఎలా లాభమో చంద్రబాబు, రేవంత్, కేంద్రం చెప్పాలని ప్రశ్నించారు. ఈ ప్రతిపాదనకు కేంద్రం ఒప్పుకుంటే మన హక్కులను శాశ్వతంగా కాలరాసినట్లేనని హరీశ్?రావు హెచ్చరించారు. పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని, ఇద్దరు కేంద్రమంత్రులు, బీజేపీ ఎంపీలు ఉన్నా వారికేమీ పట్టదా అని నిలదీశారు. ఎంపీల మద్దతు కోసం తెలంగాణ ప్రయోజనాలను విస్మరిస్తే ఊరుకోమని, కేంద్రం ముందుకువెళ్తే తెలంగాణ ప్రజలు క్షమించరని హెచ్చరించారు.

టేక్రియల్ లో ఘనంగా హిందూ యువ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో కుంకుమ పూజలు



కామారెడ్డి , అక్టోబర్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపాల్ పరిధిలోని 13వ వార్డు టేక్రియల్ గ్రామంలో హిందూ యువ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో 10 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నమూనా లో ఏడు ద్వారాలతో అలంకరించిన అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. అమ్మవారి విగ్రహ దాతగా చిందాల సుష్మ – శ్రీనివాస్ రెడ్డి పి ఎస్ ఎస్ చైర్మన్, డెకరేషన్ ధాత ఉత్తునూరి రవి పాటిల్, అన్నదాతలుగా కుర్మా శ్రీనివాస్, గడ్డమీది అరవింద్, మేడద్దుల చందు, పూజ సామాగ్రి దాత గా పెద్దపోతన్న గారి వీరేష్, పంతులు దాతగా క్యాతం రమ్య రెడ్డి – భరత్, లైటింగ్ దాతగా పెద్దపోతన్న రాజేష్, రాజేందర్, సంతోష్, సెంట్రింగ్ దాతగా క్యాతం లక్ష్మి – లక్ష్మణ్, అమ్మవారి చీరాల దాతగా వై అంజయ్య, స్వాముల భోజన దాతగా గజవాడ స్వప్న– రాజేష్, లడ్డు దాతగా ఒడ్డెం లింబాద్రి, వ్యవహరించినట్లు కమిటీ అధ్యక్షులు తెలిపారు.

దసరా పండక్కి ఊరు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వండి

కామారెడ్డి, అక్టోబర్ 17 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నివసించేవారు దసరా పండగకి తమ సొంత గ్రామాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని నాణ్యమైన తాళాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రయాణ వివరాలను సోషల్ మీడియాలో వెల్లడించవద్దని అనుమానాస్పద కదలికలు కనిపిస్తే 112 కు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్ని సాధించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 17



జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్నీ సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నుంచి గృహనిర్మాణ శాఖా అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లా డుతూ.. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్ని సాధించాలని, ఇప్పటివరకు మొదలు పెట్టని మొదటి విడత, రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లు పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు మొదలు పెట్టని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ను గుర్తించి వారికి ప్రేరణ కల్పించాలన్నారు. ఈ గూగుల్ మీట్ లో పిడి హౌసింగ్ మాణిక్యం , హౌసింగ్ ఏ ఈ,డి ఈ లు పాల్గొన్నారు.

అక్రమ పేలుడు పదార్థాల స్వాధీనం ఒకరి అరెస్టు



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 17 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమారం గ్రామంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోదాలు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు రామడుగు మండలానికి చెందిన వేముల భూమయ్యను అరెస్టు చేశారు అతని నుంచి 475 జిలేటిన్ స్టిక్స్ మరియు 3 వేల మీటర్ల డిటోనేటింగ్ వైర్ తో పాటు రెండు కంప్రెసర్ ట్రాక్టర్లను సీజ్ చేశారు తదుపరి విచారణ నిమిత్తం నిందితుడిని సామాగ్రిని సైదాపూర్ పోలీసులకు అప్పగించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

పదవుల కంటే ప్రజల కష్టాలే ముఖ్యం..

చిన్నారుల పట్ల కేటీఆర్ చూపించే అమితమైన వాత్సల్యం..







చిన్నారుల కష్టాన్ని తన కష్టంగా భావించే మనసు..
సాయం కోరితే క్షణాల్లో స్పందించే గుణం..
రామన్నపై ప్రజల్లో వెల్లువెత్తుతున్న అభిమానం..

తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం

రాజకీయాల్లో పదవులు, అధికారాలు, విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కానీ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామవుతూ, ఆపదలో ఉన్నవారికి హృదయపూర్వకంగా అండగా నిలిచే నాయకులే ప్రజల మనసుల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకుంటారు. ముఖ్యంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పసిపాపలకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించడం, కష్టాల్లో ఉన్నవారిని నేరుగా వెళ్లి పరామర్శించడం వంటి మానవీయ అంశాలు ఒక నాయకుడి ఉత్కృష్ట వ్యక్తిత్వాన్ని చాటిచెబుతాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విషయంలోనూ ఆయన అభిమానులు, సమాజంలోని విజ్ఞులు ఈ ప్రేమానురాగాల కోణాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు.

చిన్నారుల కష్టంలో కనిపించే అసలైన మానవత్వం!

ఒక చిన్నారి తీవ్రమైన వ్యాధితో బాధపడుతుంటే ఆ కుటుంబం అనుభవించే నరకయాతన మాటల్లో వర్ణించలేనిది. వైద్య ఖర్చుల భారం, సరైన చికిత్స అందుతుందో లేదోనన్న ఆందోళన, తమ బిడ్డ నవ్వుతూ తిరిగి రావాలనే తల్లిదండ్రుల నిరంతర ఆరాటం ఆ కుటుంబాన్ని మానసికంగా, ఆర్థికంగా కుంగదీస్తాయి. అలాంటి అత్యంత క్లిష్ట సమయాల్లో ఒక నాయకుడు స్వయంగా పలకరించి, పరామర్శించి, అవసరమైన సమగ్ర సహాయం కోసం తక్షణమే స్పందిస్తే ఆ కుటుంబానికి కొండంత ధైర్యం లభిస్తుంది. కేటీఆర్ వివిధ సందర్భాల్లో చిన్నారులను పరామర్శించిన తీరు, వారిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్న దృశ్యాలు ఈ మానవీయ కోణాన్ని స్పష్టంగా ఆవిష్కరిస్తున్నాయి. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే గొప్ప సందేశాన్ని ఈ పరామర్శలు సమాజానికి అందిస్తున్నాయి.

సాయం కోరిన క్షణంలోనే భరోసా ఇవ్వడమే నిజమైన ప్రజాసేవ!

రాజకీయ నాయకుడి బాధ్యత కేవలం వేదికలపై ప్రసంగాలు చేయడానికో లేదా విధానపరమైన ప్రకటనలకో పరిమితం కాకూడదు. ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారి బాధలను ఓపికగా వినడం, సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలను అన్వేషించడం, అవసరమైన వైద్య మరియు ఆర్థిక సహాయానికి తలుపులు తెరవడం అత్యంత ముఖ్యం. చిన్నారుల ప్రాణాంతక ఆరోగ్య సమస్యలు కావచ్చు, ఖరీదైన వైద్య సహాయం కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల ఆవేదన కావచ్చు, ఇతర అత్యవసర పరిస్థితులు కావచ్చు, ఇలాంటి ప్రతి సందర్భంలోనూ కేటీఆర్ చూపిన సత్వర స్పందన ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టింది. అందుకే కేటీఆర్‌ను అభిమానించేవారు ఆయనలోని ఈ స్పందించే గుణాన్ని, ఆర్తితో సహాయం చేసే తత్వాన్ని ప్రత్యేకంగా నిరూపిస్తుంటారు.

చిన్నారుల ముఖాల్లో విరిసే చిరునవ్వే అసలైన విజయం!

పిల్లల విషయంలో ప్రతి కుటుంబానికీ వర్ణించలేని భావోద్వేగ అనుబంధం ఉంటుంది. పసిపాప బాధపడితే తల్లిదండ్రులతో పాటు చూసే ప్రతి ఒక్కరి హృదయం ద్రవిస్తుంది. అలాంటి చిన్నారులను దగ్గరకు తీసి, ధైర్యం చెప్పి, నేనున్నానంటూ అభయహస్తం ఇవ్వడం సమాజంలో మానవీయ విలువలకు సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. చిన్నారులతో కేటీఆర్ గడిపిన క్షణాలు, వారి ఆరోగ్యం గురించి ఆరా తీసిన వివరాలు ప్రజల హృదయాలను తాకుతున్నాయి. ఏ చిన్నారికి ఎలాంటి వైద్య సదుపాయం అవసరమైనా వెనుకాడకుండా భరోసా ఇవ్వడం వల్ల అనేక పేద కుటుంబాల్లో మళ్లీ కాంతులు నిండాయి.

రాజకీయాలకు అతీతంగా వెళ్లివిరిసే సాయంత్ర గుణం!

రాజకీయాల్లో నాయకుల మధ్య సిద్ధాంతపరమైన భేదాభిప్రాయాలు ఉండవచ్చు. కానీ అనారోగ్యంతో పోరాడుతున్న చిన్నారులను కాపాడుకోవడం, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆసరాగా నిలవడం వంటి విషయాలకు రాజకీయ సరిహద్దులు ఉండవు. ప్రజలకు అవసరమైన కష్టకాలంలో అండుబాటులో ఉండే నాయకత్వమే సమాజంలో సానుకూల పరిణామాలకు బాటలు వేస్తుంది. కేటీఆర్‌ను అభిమానించే సమూహాలు ఆయనను కేవలం ఒక రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడిగా కొనియాడుతున్నాయి. కష్టాల్లో ఉన్నవారికి అందిన సహాయం, దాని వల్ల ఆ కుటుంబాల్లో వచ్చిన మార్పులే ఈ అభిమానాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి.

అధికార హోదాల కంటే బాధితుల కన్నీళ్లు తుడవడమే మిన్న!

ఒక నాయకుడి రాజకీయ ప్రయాణం ఎన్ని పదవులతో సాగినా, ప్రజల హృదయాల్లో నిలిచిపోయే ఘట్టాలు మాత్రం మానవీయ స్పందనలతోనే ముడిపడి ఉంటాయి. పసిపిల్లలను ఓదార్చడం, బాధితులకు ధైర్యం చెప్పడం, సహాయం కోరి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను పట్టుదలతో పరిష్కరించడం ప్రజాసేవకు కొత్త అర్థాన్ని ఇస్తాయి. ప్రజల కష్టాన్ని ఆలకించే ఓర్పు, వారి ఆవేదనను తనదిగా భావించే ఆర్ద్రత, సాధ్యమైన సహాయం అందించే దృఢ సంకల్పమే కేటీఆర్ ప్రత్యేకతగా నిలుస్తోంది. చిన్నారుల పట్ల ఆయన చూపే వాత్సల్యం, బాధితులకు ఇచ్చే భరోసా మరెంతో మందికి ప్రాణదానంగా మారుతోంది. కష్టకాలంలో తమను ఆదుకుని, తమ బిడ్డల ప్రాణాలను కాపాడిన నాయకుడిని ప్రజలు ఎప్పటికీ గుండెల్లో పెట్టుకుంటారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు పూయించి, తల్లిదండ్రుల హృదయాల్లో కొండంత ధైర్యం నింపే కేటీఆర్ మానవత్వపు హస్తం సమాజానికి ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తోంది...

తెలంగాణలో భానుడి భగభగలు..

రానున్న రెండు నెలల్లో ఎల్ నినో ప్రభావం మరింత తీవ్రం కానుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి శ్రీనివాసరావు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో గాలిలో ఉక్కపోత పెరిగి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రాబోయే రోజుల్లోనూ వాతావరణ పరిస్థితులు ఇదే విధంగా కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

చలికాలంలోనూ పెరగనున్న ఉష్ణోగ్రతలు

సాధారణంగా నవంబరు, డిసెంబరు మాసాల్లో చలితీవ్రత పెరిగి వాతావరణం చల్లబడుతుంది. అయితే ఈ సారి ఎల్ నినో ప్రభావం వల్ల శీతాకాలంలో కూడా సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగానే నమోదయ్యే అవకాశాలున్నాయి. దీనివల్ల ఈ ఏడాది చలి ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఇప్పటికే 35 నుంచి 36 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అంతర్జాతీయ వాతావరణ సంస్థల అంచనా ప్రకారం మరో రెండు నెలల పాటు ఎల్ నినో ప్రభావం బలంగా కొనసాగనుంది.

రానున్న రోజుల్లో వర్షాలకు లేని అవకాశం

సెప్టెంబరు 19న దేశంలో ప్రారంభమైన నైరుతి రుతుపవనాల తిరోగమనం, ఇప్పుడు తెలంగాణలోనూ పూర్తయింది. రానున్న 4 నుంచి 5 రోజుల వరకు రాష్ట్రంలో వర్ష సూచన ఏమీ లేదని ఐఎండీ వెల్లడించింది. గాలిలో తేమ ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం వేళల్లో మేఘావృతమై తేలికపాటి జల్లులు పడే అవకాశం మాత్రమే ఉంది. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ అనంతరం ప్రారంభమయ్యే ఈశాన్య రుతుపవనాల వల్ల కూడా తూర్పు కోస్తా తీర ప్రాంతాల్లో తప్ప తెలంగాణలో పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని, బంగాళాఖాతంలో ఏవైనా అల్పపీడనాలు ఏర్పడితే ముందస్తు సమాచారం అందిస్తామని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఢిల్లీ నిరసనల వెనుక పెద్ద స్కెచ్: బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి


ఢిల్లీలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు (ఎస్ఐఆర్) వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల వెనుక భారీ కుట్ర దాగి ఉందని తెలంగాణ బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఒకప్పుడు భారత్-బంగ్లాదేశ్ మధ్య దశాబ్దాలుగా నలిగిన సరిహద్దు ఎన్‌క్లేవ్‌ల సమస్యకు, ప్రస్తుత ఆందోళనలకు సంబంధం ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీని గద్దె దించాలనే ఏకైక లక్ష్యంతో విపక్షాలు, కొన్ని విదేశీ శక్తులు కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై ఆయన విడుదల చేసిన ఒక వీడియో ప్రస్తుతం విస్తృతంగా ప్రచారంలో ఉంది. 2015కు ముందు భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ప్రపంచంలోనే అత్యంత విచిత్రంగా ఉండేదని విశ్వేశ్వర్ రెడ్డి వివరించారు. "బంగ్లాదేశ్‌లో భారత్‌కు చెందిన 111 ఎన్‌క్లేవ్‌లు (చిన్న భూభాగాలు), భారత్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన 51 ఎన్‌క్లేవ్‌లు ఉండేవి. ఈ ప్రాంతాల్లోని ప్రజలకు సరైన గుర్తింపు, పౌరసత్వం, ప్రభుత్వ సేవలు అందేవి కావు" అని ఆయన గుర్తుచేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వం 2015లో చారిత్రక భూ సరిహద్దు ఒప్పందం ద్వారా ఈ సమస్యను పరిష్కరించిందని తెలిపారు.

పార్టీలకతీతంగా అందరూ పాల్గొని దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి

-ప్రభుత్వ సలహాదారుషబ్బీర్ అలీ


కామారెడ్డి, అక్టోబర్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)


కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను షబ్బీర్ అలీ స్వయంగా పరిశీలించి కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. ఈ ఉత్సవాలను కులమతాలకు, రాజ కీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు పంపించి ఉత్సవాలకు ఆహ్వానించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులతో సమీక్ష. దసరా ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు మున్సిపల్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, క్రీడలు, పోలీస్, అగ్నిమా పక, విద్యుత్, ట్రాఫిక్ తదితర శాఖల అధికారులతో షబ్బీర్ అలీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు వచ్చే ప్రజల భద్రత, సౌకర్యాల విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



ప్రజల సౌకర్యాలకు ప్రత్యేక ఏర్పాట్లు

ఉత్సవాలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీటి సదుపాయం, భద్రతా ఏర్పాట్లు, మరుగుదొడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను కూడా ఏర్పాటు చేయనున్నా రు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. కామారెడ్డి పట్టణంలో దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, పాత్రికేయ మిత్రులు, తతిదారులు పాల్గొన్నారు.









Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

ఆరోగ్య సిబ్బంది చేపట్టిన ధర్నాలో పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే

కామారెడ్డి ,అక్టోబర్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె శిబిరం 5 వ రోజు శిబిరాన్ని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మద్దతు తెలిపారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పూర్తి మద్దతు తెలిపిన కామారెడ్డి శాసనసభ్యులు నాలుగు నెలల చంటిపాపను పట్టుకుని ఎండలో కూర్చున్న మహిళా ఉద్యోగి దుస్థితినీ చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో గడీల పాలన, నిరంకుశ ధోరణి



స్పష్టంగా కనిపిస్తోంది. శాంతియుతంగా తమ డిమాండ్ల కోసం దీక్ష చేసుకుంటామంటే కనీసం నీడ కోసం టెంట్ వేసుకునేందుకు కూడా అనుమతి ఇవ్వకుండా ఉద్యోగులను, వారి చంటిపిల్లలను రోడ్డుపై మండుటెండలోనే కూర్చోబెట్టడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ కుసంస్కారానికి నిదర్శనం అని, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే ఉద్యోగులపై ఈ ప్రభుత్వం ఇలాంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడటం గర్హనీయం అని అన్నారు. ఇంతటి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం, 'సమాన పనికి సమాన వేతనం' సూత్రాన్ని అమలు చేయకపోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేపడుతున్న న్యాయమైన పోరాటానికి తన పూర్తి మద్దతు ఉంటుందని, వారి సమస్యలు తీరేవరకు అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

స్వయం సమృద్ధి పర్యాటక నమూనా దిశగా జక్కాని నాగన్న బావి

-మహిళా సంఘాలకు ఉపాధి, జల సంరక్షణకు ప్రతీక

కామారెడ్డి, అక్టోబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలోని చారిత్రక కట్టడం జక్కాని నాగన్న బావి జిల్లాలో శాశ్వత పర్యాటక ప్రదేశంగా రూపుదిద్దుకుంటోంది. జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్, ఐ.ఏ.ఎస్. మార్గదర్శకత్వంలో ఈ బావిని పర్యాటకం, మహిళా సాధికారత, జల సంరక్షణలను మేళవించిన స్వయం సమృద్ధి నమూనాగా అభివృద్ధి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ 09.10.2026న నాగన్న బావిని సందర్శించి, పారిశుద్ధ్య పనులు, ఇతర అనుబంధ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఆ మేరకు అన్ని పనులు పూర్తి చేయబడ్డాయి. ఈ అభివృద్ధి ఫలితంగా, "థకిట షో" సంస్థ వారు తమ జానపద గీతం "భామ సుందరాలో" చిత్రీకరణకు నాగన్న బావిని ఎంచుకున్నారు. చారిత్రక కట్టడానికి ఎలాంటి నష్టం కలగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని గ్రామ పంచాయతీ నిబంధనలు తెలియజేయగా, నిర్వాహకులు వాటిని పాటిస్తామని అంగీకరించి రూ.



8,000/- రుసుము గ్రామ పంచాయతీకి చెల్లించారు. 13.10.2026 రాత్రంతా సుమారు 100 మంది కళాకారులతో చిత్రీకరణ విజయవంతంగా జరిగింది. ఈ పాట గ్లింప్స్ 15న యూట్యూబ్‌లో విడుదలైంది. సంగీతం వెంకట్ అజ్మీరా, నృత్య దర్శకత్వం డ దర్శకత్వం శేఖర్ వైరస్ అందించగా, మాధురి రాథోడ్ నటించారు. చిత్రీకరణలు, సందర్శకుల ద్వారా వచ్చే ఆదాయాన్ని బావి నిర్వహణకే వినియోగిస్తూ, పర్యాటక ప్రదేశం తనంతట తానే నిలదొక్కుకునేలా చేయడమే ఈ నమూనా లక్ష్యం. ప్రాంగణ నిర్వహణ, పరిశుభ్రత, సందర్శకుల సౌకర్యాలు వంటి కార్యకలాపాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించడం ద్వారా స్థానిక మహిళలకు స్థిరమైన ఉపాధి కల్పించబడుతుంది. ఎస్ హెచ్ జి ద్వారా నిర్వహించే స్టాళ్లు/సేవల వివరాలు ఇక్కడ చేర్చండి.రి అలాగే, పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ ద్వారా సంప్రదాయ జల సంరక్షణ పద్ధతుల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం జరుగుతోంది. చిత్రీకరణ సందర్భంగా కల్పించిన ఏర్పాట్లకు గాను దర్శకులు, నిర్వాహకులు జిల్లా కలెక్టర్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన ఎంపీడీఓ, ఎంపీఓ, ఎస్.ఐ., గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు. కలెక్టర్ గారి కృషితో తమ గ్రామంలోని చారిత్రక నాగన్న బావికి గుర్తింపు, మంచి పేరు వచ్చిందని లింగంపేట్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా కలెక్టర్కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడే పెద్దబతుకమ్మ,సద్దుల బతుకమ్మ పండుగ

-ఉమారాణి వైద్య న్వాడీ టీచర్

కామారెడ్డి ,అక్టోబర్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రథనిది)

నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ పండు గ తెలంగాణకే పరిమితమైనప్ర కృతిపండుగ. ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజులు జరుపుకుం టారు. తేలంగాణ ఉద్యమంలో దీనిప్రాధాన్యతపెరిగిరాష్ట్రపండుగగాజరుపుకుంటున్నా ం.పువ్వులనే పూజించే విధానం ఈ పం డుగ విశిష్టత. గత వెయ్యి సంత్సరాల నుండి బతుకమ్మ నుగౌరిగాపూజిస్తున్నారు. తెలం గాణ ప్రజలు వర్షాకా లం చివర లో శీతకాలంప్రారంభలోవస్తుం ది. దసరాకుఒక్కటిరెండురోజు ల తేడాలో వస్తుంది. ఇప్పుడు ఆదివారం నాడు జరుపుకుం టున్నారు. తెలంగాణఉద్యమం లోఒకఉత్తేజంకల్గించిరాష్ట్ర సాధనలోకీలకపాత్రవహించింది.నేడువిదేశాల్లోసైతం ఆడు తు న్నారు విమల సంధ్య అక్క వామపక్ష భావజాలం ఉన్న వారు బడుగుల బతుక మ్మ ప్రాచుర్యంలోకి తెచ్చారు. ఒక్క ప్పుడు రెడ్డిల బతుకమ్మ, కాపు లబతుకమ్మ ,కుర్మోళ్ల బతు కమ్మ అంటూ కులాల వారి గాఉండేవి.కొన్నికులాలువారుఎస్.సిఎస్.టిలుఆడేవార ు కాదు.నేటి ఉద్యమ ఫలితం గా వారి వారి అస్తిత్వపు గీటు రాయిగా మరి బతుకమ్మ అం



దరిపండుగఅయింది.ఈపండు గకు రెండు కథలు ప్రాచు ర్యం లో ఉన్నాయి. బట్టు రాజుచోళ దేశాన్ని పారిపా లిం చేవారు అందులోధర్మంతో కూడినవా డు.ఒకయుద్ధంలోఅన్ని కోల్పోయి భార్య సత్యవతి తో అడవులకువెళ్లినడు.మహాలక్ష్మినితపస్సుతోమెప్పించెను .అప్పుడు సాక్షిత్కరించిన లక్షిమి నీకుఏమివరంకావాలనికోరింది.నీవే నా గర్భం లో జనించా లని కోర గా సమ్మతించి తద స్తూ అని ఆరోగ్యంగా బతుక మ్మ అని దివించింది. బతుక మ్మగా పిలుచుకొని తిరిగి వారి రాజ్యాన్ని పొంది ఆనందంగా జీవించారు.క్రీస్తు శకం 997 వేములవాడ చాళుక్యులు పారిపాలించే వారు. వారు వేములవాడ రాజరాజేశ్వరుణ్ణి బాగా ఆరాధించే వారు. ఆపద లో ఉన్నప్పుడు వారు రాజేశ్వ రి మాతను ప్రార్థించే వారు. స్వయంగా క్రీస్తు శకం 1006 బారిశివలింగాన్నిప్రతిష్టించారు రు.నిజాంనవాబులదురగతలను జానపదుల రూపంలో స్త్రీ లు పాడుకునే వారు. తమ శ్రమ ను హక్కులను లిపి లేని పాటలు జన పథాలరూపం లో పాడుకునే వారు. తెలం గా ణ ఏర్పడ్డ తర్వాత బతుకమ్మ చీరలపంపిణీ,తెలంగాణజాగృ తి ద్వారా కవిత అధ్వర్యం లో విశ్వవ్యాప్తితం అయ్యింది.ఈ పండుగనేడుపోటపోటీగాజరుపుకుంటున్నారు ఆ రోజు భక్తి శ్రద్ధలతో జరు పుకుంటే నేడు బతుకమ్మ ఆడే తీరే మారిం ది.డి.జెపాటలకుఅనుగుణంగా విభిన్న స్టెప్పుల తో ఆడు తున్నారుచింతపండుపులుపుసద్ది,కరియలు,కొబ్బరి సద్ది వీలును బట్టి 5 రకాల సద్దులు చేస్తారు.అష్టమి రోజు గ్రామ కూడలిలో పేర్చి ఊర్లో డప్పు చప్పట్లతో బతుకమ్మలు ఒక దగ్గర పెట్టి ఆడి గ్రామ చెరు వులోనిమజ్జనంచేసిముత్తైదువులు ఒక్కరు వాయినాలు ఇచ్చుకుంటారు. పెళ్లి అయిన ఆడపిల్లలను ఇంటికి అతి తు లుగా పిలు చుకొని చీర సారె పెడతారు.ఒక అస్తిత్వ ప్రతికై ప్రకృతి ఎన్నో ఇచ్చింది. తిరిగి దానికే ఇవ్వాలి అనే స్పృహను బతుకమ్మతెలుపుతుంది.బతుకునేర్పేఅమ్మబతుకమ్మ.రే పటితారనికిజాగ్రత్తగానేర్పుదాంఆరోగ్య,ఐశ్వర్య,ఉద్యవ ం,సంస్కృతి నేపథ్యంగల బతుక మ్మ సాంఘిక అసమాన తలకు దూరంగా ఏకత్వానికి తెచ్చిం ది అనే దానిలోసందేహంలేదు.

పూల పండుగకు వేళాయే.. సద్దుల బతుకమ్మకు ముస్తాబైన బొంరాస్‌పేట్ మండలం!

బొంరాస్‌పేట్ (అక్టోబర్ 17) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ముగింపు వేడుకైన సద్దుల బతుకమ్మను బొంరాస్‌పేట్ మండలంలో ఘనంగా నిర్వహించేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలు, తండాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో జరగనున్నాయి. తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ప్రత్యేకమైన బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులపాటు ప్రకృతి ఒడిలో లభించే వివిధ రకాల పూలతో అందంగా పేర్చి పూజించడం ఆనవాయితీగా వస్తోంది. తొమ్మిదో రోజు జరుపుకునే సద్దుల బతుకమ్మతో ఈ పండుగకు ముగింపు పలుకుతారు. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొననున్నారు. గ్రామాల్లో మహిళలు ఒకచోట చేరి బతుకమ్మల చుట్టూ వలయంగా నిలబడి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ వేడుకలను నిర్వహించనున్నారు. అనంతరం బతుకమ్మలకు పూజలు చేసి, సద్దుల బతుకమ్మ నైవేద్యాలను సమర్పించి అమ్మవారి ఆశీస్సులు కోరుకోనున్నారు. కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామాల్లో సుఖశాంతులు నెలకొనాలని మహిళలు ప్రార్థించనున్నారు. బతుకమ్మ పండుగ పూలను పూజించడం ద్వారా ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయాన్ని చాటిచెబుతుంది. మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ తరతరాలుగా కొనసాగుతోంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ కలిసి పాల్గొనడం ద్వారా గ్రామాల్లో పండుగ శోభ మరింత పెరుగుతుంది. సద్దుల బతుకమ్మ వేడుకల నేపథ్యంలో మండలంలోని గ్రామాలు, తండాల్లో పండుగ సందడి నెలకొననుంది. మహిళలు తమ సంప్రదాయాలను కాపాడుకుంటూ, భక్తి భావంతో బతుకమ్మ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



తెలంగాణ పత్రిక పలిగొండ మండలం అక్టోబర్ 17.

యాదాద్రి భువనగిరి జిల్లా: తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈరోజు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తుర్కపల్లి మండలం రామోజీ నాయక్ తండాలో హైకోర్టు, జిల్లా కోర్టు న్యాయమూర్తుల సందర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గుండాల మండలం దుర్గి బావి గ్రామంలో గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. గుండాల మండలం వేల్మజాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆలేరు పట్టణంలోని వైఎస్సార్ గార్డెన్స్‌లో గుడిసె లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజా పాలనలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య నాయక్ తండాలో భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

బొంరాస్‌పేట్ (అక్టోబర్ 17) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

బొంరాస్‌పేట్ మండలం సూర్య నాయక్ తండాలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆశ్వయుజ శుద్ధ సప్తమి సందర్భంగా శనివారం ఏడో రోజు అమ్మవారిని భక్తులు ప్రత్యేకంగా పూజించారు. తండాలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఏడో రోజు దుర్గాదేవిని కాలరాత్రి రూపంలో ఆరాధిస్తారు. దుష్టశక్తులపై విజయం సాధించి, భక్తులకు ధైర్యం, శక్తి, శుభాలను ప్రసాదించే దేవతగా కాలరాత్రి అమ్మవారిని భక్తులు విశ్వసిస్తారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తితో మొక్కులు చెల్లించుకుంటారు. నవరాత్రి ఉత్సవాలు తండా ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, ఐక్యతను చాటుతున్నాయి. మహిళలు, యువత, పెద్దలు భక్తితో అమ్మవారి పూజల్లో పాల్గొంటూ ఉత్సవాలను ఆధ్యాత్మికంగా జరుపుకుంటున్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ప్రార్థిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి పూజలు, భక్తి కార్యక్రమాలతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తమ కుటుంబాలకు సుఖశాంతులు కలగాలని కోరుకుంటున్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి

-దోమకొండ సర్పంచ్ ఐరేని నర్సయ్య

కామారెడ్డి ,అక్టోబర్ 17 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు కామారెడ్డి జిల్లాదోమకొండ సర్పంచు ఐరెని నరసయ్య తెలిపారు. శనివారం పాత బస్టాండ్ నుండి గడికోట మీదుగా కుడి చెరువు వరకు పరిసరాలు ముళ్ళ పొదలను ట్రాక్టర్ తో తొలగించడం జరిగిందన్నారు. చత్రపతి శివాజీ నుండి మొదలుకొని బతుకమ్మలు నిమజ్జనం చేసే చోట విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే దోమకొండ లోని ప్రధాన వీధుల్లో బతుకమ్మలను పెట్టి మహిళలు ఆడేందుకు వసతులను కల్పించడం జరిగిందన్నాడు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి, కూర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

మెట్లకుంటలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు



బొంరాస్‌పేట్ (అక్టోబర్ 17) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

మండలంలోని మెట్లకుంట గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు విధానం, పంట సాగుకు అనుకూలమైన పరిస్థితులు, మొక్కల పెంపకం, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, పంట దిగుబడిపై రైతులకు వివరించేలా అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని, సాగులో ఆధునిక పద్ధతులు పాటించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. రైతులు పంట సాగుకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకొని, వ్యవసాయ శాఖ సూచనల మేరకు సాగు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బ్రతుకుపై విరక్తితో చెరువులో పడి వ్యక్తి మృతి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 17

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన సాయబు గారి పుష్పల భర్త నాంపల్లి గౌడ్ (లేట్)వయస్సు 63 సంవత్సరాలు, కులం గౌడ్. వారికి ఒక కుమార్తె, ముగ్గురు కుమారులు సంతానం. కాగా, ఆమె పెద్ద కుమారుడు రెండవ కుమారుడు గతంలోనే మృతి చెందారు. మూడవ కుమారుడైన సాయబుగారి నరేందర్, వయస్సు 31 సంవత్సరాలు గతంలో వివాహం చేసుకోగా, సుమారు పది సంవత్సరాల క్రితం విడాకులు అయ్యాయి. అప్పటి నుండి నరేందర్ మద్యపానానికి బానిసై, ఎలాంటి పని చేయకుండా తిరుగుతున్నాడు ఈక్రమంలో, సాహెబ్ గారి పుష్పల తన ఆరోగ్య చికిత్స నిమిత్తం 15-09-2026న కొల్లూరు గ్రామంలో నివసిస్తున్న తన కుమార్తె నేరెళ్ల రేఖ ఇంటికి వెళ్లగా ఆమె ఊరిలో లేని సమయంలో, నరేందర్ ఒంటరిగా ఉన్నాడని గత కొంతకాలంగా అతిగా మద్యం సేవిస్తున్న నరేందర్, అప్పుడప్పుడు తనతో తాను ఒంటరిగా జీవించలేకపోతున్నానని, ఎక్కడైనా పడి చనిపోతానని చెబుతుండేవాడనీ పుష్పల తెలిపింది తేదీ 17-10-2026న సాయంత్రం సుమారు 4.00 గంటల సమయంలో గంభీరావుపేట గ్రామానికి చెందిన బంగ్లా రాజు ఫోన్ చేసి, నరేందర్ ఆల్మోగుల చెరువులో పడి మృతి చెందినట్లు పుష్పలకి సమాచారం అందించాడు. వెంటనే ఆమె అక్కడికి వెళ్లి చూడగా, తన కుమారుడు మృతి చెంది ఉన్నాడు తన కుమారుడు గత కొంతకాలంగా మద్యపానానికి బానిసై, జీవితంపై విరక్తితో మనోవేదనకు గురై, ఆల్మోగుల చెరువులో పడి మృతి చెంది ఉండవచ్చని ఆమె తెలిపింది. తన కుమారుడి మృతిపై ఎవరి మీదా ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు

ఉత్సాహ భరితంగా సాగి..ముగిసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్...







-మొదటి బహుమతి పోచ్చన్ పల్లి. టీం..

-పాపన్నపేట కు ద్వితీయ బహుమతి...

పాపన్నపేట, అక్టోబర్ 17:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో పాపన్నపేట... మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నాలుగు రోజుల నుండి భారతి సిమెంట్ ఆధ్వర్యంలో సుధా ట్రేడర్స్ పర్యవేక్షణలో క్రీడలు నిర్వహించారు.. శనివారం నాడు పాపన్నపేట హైస్కూల్ మైదానంలో ఫైనల్ మ్యాచ్ హోరాహోరి గా పోటీపడ్డారు. ఈ క్రీడల్లో మొదటి విజేతగా పోచ్చన్ పల్లి టీం.. రెండవ విజేతగా పాపన్నపేట టీమ్ తృతీయ బహుమతి పోచ్చన్ పల్లి తండా టీం విజేతలుగా నిలిచారు. బహుమతుల బహుకరణ కార్యక్రమానికి . ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, భారతి సిమెంట్ మేనేజ్మెంట్ నాగేశ్వరరావు , శ్రీధర్ సుధా ట్రేడర్స్ యజమాని మున్నూరు శంకరయ్య, తో పాటు స్థానిక నాయకులతో కలిసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు..... ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. క్రీడల్లో ఓటమి గెలుపులు సహజమేనన్నారు... ఓటమి గెలుపుకు నాంది అవుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు సుధాకర్, సంతోష్. తో పాటు పాపన్నపేటలోని పలు నాయకులు. మాజీ గురుమూర్తి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కలీం, మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, వికలాక్షప్ప, శ్రీకాంతప్ప, గౌస్ వివిధ యువజన సంఘాల సభ్యులు.. క్రీడాకారులు పాల్గొన్నారు...

పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

-నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

-కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన

-జిల్లా ఎస్పీ. డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 17





పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తూ, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం వార్షిక తనిఖీలో భాగంగా కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరును సమీక్షించారు. నేరస్తులకు శిక్షలు పడేలా పటిష్ట ఆధారాలు సేకరించి, కోర్టుల్లో కేసుల నిరూపణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అనుమానితులపై నిఘా పెంచి, రాత్రి పెట్రోలింగ్‌ను పటిష్టం చేయాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు గ్రామస్థాయిలో ప్రజలతో సమన్వయం పెంచుకొని, స్థానిక సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పండుగల సందర్భంగా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన ఎస్పీ మాట్లాడుతూ.. విధులను క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన ఎస్పీ మాట్లాడుతూ.. విధులను క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక







-అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-వైభవంగా బతుకమ్మ సంబురాలు

-మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -17

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ సంబురాలు శనివారం వైభవంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో. సమీకృత కార్యాలయాల సముదాయంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, బతుకమ్మ పాటలకు మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి ఆడిపాడారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మలు తీర్చిదిద్దారు. మొదటి బహుమతి జిల్లా వ్యవసాయ శాఖకు రాగా, రెండో బహుమతి రెవెన్యూ శాఖకు, మూడో బహుమతి శాఖకు ఎం పీ పీ ఎస్ తంగళ్లపల్లి కి వచ్చింది. ఈ సందర్భంగా విజేతరకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేసి.. అభినందించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా బతుకమ్మను అందంగా తీర్చిదిద్ది ఆడిపాడారని కొనియాడారు. వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించామని, ఆదివారం సిరిసిల్లలో సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నామని వివరించారు. ముందస్తుగా అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, వేములవాడ ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వివిధ శాఖల జిల్లా అధికారులు అష్టల్ బేగం, సౌజన్య, ఏంజెలా ఆల్ఫ్రెడ్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకే నిరంతరం శ్రమించేలా కృషి చేయాలి

...బిజెపి నాయకులను సన్మానించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

తెలంగాణ పత్రిక అక్టోబర్ 17:

భాజపా పార్టీలో పదవులను అధిరోహించిన వారు ప్రజాసేవకే నిరంతరం కృషి చేయాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏమాజీ సూచించారు .

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ, ఓబిసి మోర్చలలో వివిధ పదవులు పొందిన బిజెపి నాయకులను బిజెపి రాష్ట్ర నేత, జడ్పీటీసీ ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి ఘనంగా సన్మానించారు. శనివారం నాడు స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సీ మోర్చ జిల్లాధ్యక్షుడు కృష్ణ దేవరాయలు, ఉపాధ్యక్షులు ఎరుకల నర్సింగ్, ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు రామయ్య యాదవ్,కోయిల్కర్ గోవర్ధన్, జిల్లా కార్యదర్శి ఆకుల శంకర్ లను కొయ్యల ఏమాజి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారినీ అభినందించారు.

